నమస్తే తెలంగాణ

వరంగల్

అర్బన్

వాతావరణం
గరిష్ఠం 29.5°
కనిష్ఠం 14°

శనివారం 06, జనవరి 2018 ntnews.com ntwarangal.com పేజీలు : 20



ఆడపిల్ల పుడితే
అధైర్య పడొద్దు

- మేనమామ సీఎం కేసీఆర్ అండగా ఉన్నారు..
- 24గంటల విద్యుత్ దేశ చరిత్రలో నిలుస్తుంది
- నిరుపేదలకు చేరుతున్న సంక్షేమ ఫలాలు
- తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజల ముఖాల్లో చిరునవ్వులు
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

18

ఆడపిల్ల పుడితే నిరుపేద తల్లిదండ్రులు అధైర్యపడొద్దు.. ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామలా వారికి అండగా ఉన్నారు.. అని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమం శుక్రవారం వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఇటుకాలపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కడియం మాట్లాడారు. 24 గంటల విద్యుత్ దేశ చరిత్రలో చిరస్థాయిలో నిలిచి పోతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. – నర్సంపేట రూరల్ విలేకరి

- పత్తి తొలగింపునకు ముగిసిన గడువు
- పంటకాలం కుదిస్తేనే మేలు
- గులాబీ పురుగు ఉధృతిపై ఆందోళన
- ప్రమాదకర స్థాయిని దాటిన మహమ్మారి
- తెల్ల బంగారం సాగుపై నీలినీడలు
- జాగ్రత్తలు పాటిస్తేనే భవిష్యత్తుకు మనుగడ



పొడిగిస్తే ముప్పే..!



13

పత్తి పంటపై గులాబీ పురుగు ఈ యేడు పెను ప్రభావం చూపింది. ఎన్ని రకాల మందులు వాడినా అదుపు కాకపోగా, మరింతగా విజృంభించింది. ఈ పురుగు పంట సాగునే ప్రశ్నార్థకం చేసే స్థాయిలో నష్టపరిచింది. గత ఏడాది మంచి లాభదాయక ధర రావడంతో ఈసారి మెజారిటీ రైతాంగం పత్తి సాగు వైపే మొగ్గు చూపింది. జిల్లాలో సుమారు 18 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అనుకున్నట్లుగానే మొదట్లో ఏపుగా పెరిగిన పత్తి చేను కాయ దశకు వచ్చే సరికి చతికిలపడింది. ఈ యేడు ప్రతికూల వాతావరణం పంటలపై పలు రకాల పురుగు ఉధృతికి దోహద పడింది. గులాబీ రంగు పురుగు తన పూర్తిస్థాయి తడాఖాను చూపింది. దీంతో ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖను ఆదేశించింది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పత్తి పంట కాలాన్ని పొడిగిస్తే ముప్పు ఏర్పడనుందని వివరించింది. డిసెంబర్ 31వ తేదీ లోపు అన్నదాతలు పత్తి క్షేత్రాల్లో పంటను తొలగించుకోవాలని గడువు కూడా విధించింది. అయితే పత్తి ధర క్రమక్రమంగా పెరుగుతుండడంతో రైతాంగం చేన్లను తొలగించేందుకు నిరాకరిస్తోంది.

– వరంగల్ సబర్బన్, నమస్తే తెలంగాణ

మతతత్వ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు



3

- అనధికారికంగా టీఆర్ఎస్ గెలుపు ఖాయమైంది
- ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్
- 44వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అనిశెట్టి సరితకు మద్దతుగా ప్రచారం

మధ్య పేజీల్లో



31 జనవరి-03 ఫిబ్రవరి 2018

బండ్ల ప్రయాణానికి
భరోసా..!

- అడవిలో బండ్లబాటల నిర్మాణం
- రూ. 32.2లక్షలతో దారులు సిద్ధం
- ఐదు లక్షల మంది భక్తులకు ప్రయోజనం
- మూగజీవుల రక్షణకు పశుసంవర్ధకశాఖ చర్యలు

సబ్ అర్బన్

ntnews.com ntwarangal.com

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా
- పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలి
- సమీక్షా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ కిషన్

హసన్‌పర్తి, జనవరి 5: శాంతి భద్రతల పట్ల పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి నేరాల నియంత్రణకు నిఘాను ఉధృతం చేయాలని ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్ పోలీసు సిబ్బందికి సూచించారు. శుక్రవారం పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పోలీసు అధికారులు తమ పరిధిలో సమగ్ర సమాచారం తెలుసుకోవాలన్నారు. నేరాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అసాంఘటిత గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళలో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్సై సుధాకర్‌తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

నేర ప్రవృత్తిని మానుకోవాలి

రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని మానుకొని పోలీసులకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్ సూచించారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు శుక్రవారం ఇన్‌స్పెక్టర్ కిషన్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కక్షలతో నేరాలకు పాల్పడి తమ విలువైన జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దన్నారు. కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి సాధారణ జీవితాన్ని గడపాలన్నారు. గ్రామాల్లో నేరాలకు పాల్పడే వారిపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్, రవీందర్, ఏఎస్సై ఉపేందర్‌రావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ కిషన్

పెరల్స్ ఖాతాదారులు వివరాలు నమోదు చేయాలి

కమలాపూర్ : పెరల్స్ కంపెనీ చెల్లింపులు చేపట్టేందుకు ఖాతా వివరాలను ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాంబయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. www.sebiommitteep aclrefu md.comలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఈ నెల 9న జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కమలాపూర్ : మండలంలోని గూడూరు గ్రామంలో ఈనెల 9న జోనల్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వివేకానంద సంఘం అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు వినయ్ సాగర్, కోశాధికారి అఖిల్ తెలిపారు. 817945 4566, 8978649415 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఎల్ ఈడీ బల్బుల పంపిణీ

కమలాపూర్ : మండలంలోని గూనిపర్తి గ్రామంలో ఎల్‌ఈడీ బల్బులను ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ నవీన్‌కుమార్ పంపిణీ చేసినట్లు సంఘమిత్ర వలంటరీ ఆర్గనైజేషన్ రంజిత్‌కుమార్, సర్పంచ్ రజిత శుక్రవారం తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ధర్మసాగర్ : వ్యవసాయానికి 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం మండలకేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుడివెనుక దేవేందర్, ప్రధాన కార్యదర్శి చాడ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షుడు రేమిడి మహేందర్‌రెడ్డి, దేవేందర్, హరీశ్, సర్పంచ్ రజిత, గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సోమయ్య, రమేశ్, మాధవరెడ్డి, ప్రసాద్, మొండయ్య, లసుమయ్య తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఉద్యమకారులు బయోడేటా అందజేయాలి

తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి

హసన్‌పర్తి : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు బయోడేటాను అందజేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు. మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో జరిగిన ఉద్యమకారుల ఐక్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమంలో కీలకంగా పనిచేసి జైలు జీవితం అనుభవించి, అరెస్టులు, బైండోవర్, రిమాండ్, పేపర్ కట్టింగ్స్, సర్టిఫికెట్ల ఆధారాలను ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే సమావేశంలో అందజేయాలని కోరారు. ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌ను కోరనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు చంద్రమోహన్, రాజేందర్, భాగ్యలక్ష్మి, శోభారాణి, రహీమున్నీసా బేగం, లింగమూర్తి, మంజుల తదితరులున్నారు.



బయోడేటాను సేకరిస్తున్న కన్వీనర్ రవి

మార్నేని కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

ఐనవోలు : ఐనవోలు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మార్నేని రామారావు తల్లి సుకపాల ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. వారివెంట ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నాయకులు నాగుర్ల వెంకన్న, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, మండల అధ్యక్షుడు మునిగాల సంపత్‌కుమార్, మార్గం భిక్షపతి, ఏఎంసీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ మధు, నాయకులు జన్ను కుమారస్వామి, తండా వెంకన్న, డబ్బాశ్రీను, వినోద్, రమేశ్ ఉన్నారు.



రామారావుతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం, పక్కన ఎర్రబెల్లి

టీపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి: టీపస్ ఉపాధ్యాయసంఘం నూతన క్యాలెండర్‌ను శుక్రవారం భీమదేవరపల్లి మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాధికారి సాంబశివరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లారావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దార్ల మోహన్‌దాస్, యర్ర దయాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కండెం శ్రీనివాస్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, టీపస్ నాయకులు

అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చంద్రమౌళి

ఎల్కతుర్తి: తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని దామెర గ్రామానికి చెందిన సాతూరి చంద్రమౌళిని నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మైసయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేళ్లుగా అంబేద్కర్ సంఘంలో చురుకుగా పని చేస్తున్నందుకుగాను చంద్రమౌళిని నియమించినట్లు తెలిపారు.



జాగృతి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా విక్రంగౌడ్

ఎల్కతుర్తి: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా విక్రంగౌడ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు పబ్బోజు శ్రీకాంత్‌చారి తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన జాగృతి నాయకులు దాస్యం విజయ్‌భాస్కర్, పబ్బోజు శ్రీకాంత్‌చారి, కోరబోయిన విజయ్, నమిండ్ల అరుణ్, ఐలేశ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌కు విక్రంగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



బ్యాంకు సేవలు అభినందనీయం

హసన్‌పర్తి : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్న ఎస్‌బీఐ శాఖ సేవలు అభినందనీయమని కార్పొరేటర్ నాగమల్ల ఝాన్సీలక్ష్మీ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కస్టమర్ సర్వీస్ పాయింట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాతాదారులు సర్వీస్ పాయింట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్, దాసరి జ్యోతి, శ్రీకాంత్, రాజేందర్, విఠల్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



సెంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

ఖురాన్ పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

ధర్మసాగర్ : ఖురాన్ పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని ముస్లిం మతగురువు హఫీజ్ మహ్మద్ ముజాహిద్‌అలీ అన్నారు. ఇటీవల అర్బన్, రూరల్ జిల్లాల స్థాయి ఖురాన్ పఠన పోటీలను నిర్వహించగా, శుక్రవారం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మహ్మద్ సప్రీన్, రెండో బహుమతి సనాఅఫ్రీన్ సాధించారు. కార్యక్రమంలో ఎంఏ కలాం, సయ్యద్ సమీయుల్లా, అబ్దుల్ షుఖూర్, ఎండీ యాసీన్, జహంగీర్, షాదీక్‌పాషా, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ లాల్ మహ్మద్, సలీం, పాషా, రహీమ్ ఉన్నారు.



విద్యార్థినిని సన్మానిస్తున్న ముస్లిం మతపెద్దలు

వైద్య ఖర్చుల కోసం మంత్రి ఈటల ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న మంత్రి ఈటల

కమలాపూర్ : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన కొండపాక రమకు వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం రూ. 4.30 లక్షల చెక్కును అందజేసినట్లు సర్పంచ్ వక్కల రజిత, ఎంపీటీసీ ముంజ పద్మ తెలిపారు. గ్రామానికి చెందిన కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోందని, ఈ క్రమంలో వ్యాధి తీవ్రం కావడంతో హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో వైద్యం చేయించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రూ.ఐదు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితురాలి విషయాన్ని మంత్రి ఈటల రాజేందర్‌కు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4.30లక్షల చెక్కును అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్‌కు టీఆర్‌ఎస్ నాయకులు ముంజ సత్యం, వక్కల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

కమలాపూర్ : కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం పదో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పద్మావతి శుక్రవారం తెలిపారు. 2016 –17 వరకు మండలంలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం తుది నివేదికను ప్రజావేదికలో సమర్పించనున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజావేదికకు హాజరుకావాలని కోరారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

డీఐఈవో లింగయ్య

ఐనవోలు : విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఇంటర్మీడియట్ విద్యా అధికారి లింగయ్య అన్నారు. శుక్రవారం హన్మకొండ ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వనమాల కనపర్తిలో శీతాకాల శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ స్వప్న, హెచ్ఎం సుభద్ర, అధ్యాపకులు జయపాల్‌రెడ్డి, శ్రీదేవి, రవీందర్, అధికారులు ప్రవీణ్‌కుమార్, సమ్మయ్య ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగయ్య



విశ్వనాథరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కడియం శ్రీహరి

విశ్వనాథరావుకు డిప్యూటీ సీఎం నివాళి

కాజీపేట/సిద్ధార్థనగర్, జనవరి05: అమెరికాలో ఇటీవల మృతి చెందిన డాక్టర్ వొడితెల విశ్వనాథరావు కుటుంబసభ్యులను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి పరిమర్శించారు. కాజీపేట పట్టణంలోని విశ్వనాథరావు స్వగృహానికి కడియం శుక్రవారం వెళ్లారు. డాక్టర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విశ్వనాథరావు తనయుడు డాక్టర్ పవన్‌కుమార్‌ను పరామర్శించారు. డాక్టర్ మృతిపై ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు పరామర్శ..

సిద్ధార్థనగర్: అనంతరం హంటర్‌రోడ్‌లోని రాజ్యసభ సభ్యుడు, విశ్వనాథరావు సోదరుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఇంటికి వెళ్లి ఆయనను కడియం పరామర్శించారు. డిప్యూటీ సీఎం వెంట ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, నగరం మేయర్ నన్నపునేని నరేందర్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, లలితాయాదవ్, పలువురు నాయకులు తదితరులున్నారు.



కెప్టెన్ లక్ష్మీకాంతారావుతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

టీఆర్ఎస్ గెలుపు ఖాయం

బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు: ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్.. ఉప ఎన్నికకు విస్తృత ప్రచారం

నయీంనగర్, జనవరి05: 44వ డివిజన్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపు ఖాయమైపోయిందని పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు బూత్‌లలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకే ఓటేసి సరితను గెలిపించుకుంటామని వృద్ధులు, వితంతువులు అంటున్నారని వివరించారు. బీజేపీ హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తోందని, ఆ పార్టీకి ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. అన్ని పార్టీల నాయకులను కలిసి అభ్యర్థులను పోటీ నుంచి విరమించుకోవాలని కోరగా టీడీపీ, కాంగ్రెస్, వైసీపీ, స్వతంత్ర అభ్యర్థులు మంచి మనస్సుతో సరితకు మద్దతుగా నిలిచారని, కానీ బీజేపీ జిల్లా అధ్యక్షులు రావు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. అనధికారికంగా టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఎప్పుడో ఖాయమైపోయిందన్నారు. హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ యజమానుల సంఘం సరితకు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆ మేరకు చేసిన తీర్మానపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. అభ్యర్థి సరిత 2, 3వ బూత్‌లలో ప్రచారం చేశారు. ఆయా బూత్‌లకు కేటాయించిన కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డిప్యూటీ మేయర్ సిరాజోద్దీన్, కార్పొరేటర్లు బొడ డిన్న, నల్ల స్వరూపారాణి, మిడిదొడ్డి స్వప్న, మాజీ కార్పొరేటర్ బాబురావు, ఖాదీ అండ్ డెవలప్‌మెంట్ విలేజ్ బోర్డు చైర్మన్ మౌలానా, వెంకట్రాజం, నాయకులు పిన్నోజ్ సతీశ్, రాచమల్ల రవీందర్, భిక్షపతి, కందికొండ వేణుగోపాల్, సొరం రఘు, గణేశ్, టీఆర్ఎస్వీ నేతలు కోరంన్న, రాజేంద ర్, ప్రశాంత్, ట్రాక్టర్ యూనియన్ నేతలు బండి కుమార్, బొమ్మతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్ అభ్యర్థికి సరితకు మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యేకు లేఖనిస్తున్న ట్రాక్టర్ యూనియన్ బాధ్యులు



9వ బూత్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, నాయకులు

పలువురు వ్యాపారులకు నోటీసులు

కరీమాబాద్, జనవరి05: వ్యాపారాలను నిర్వహిస్తూ లెక్కలను చూపని, పన్నులను కట్టని పలువురు వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నోటీసులను జారీ చేశారు. జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా కొందరు వ్యాపారులు అందుకు సంబంధించిన రిటర్న్ ఫైళ్లను దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలో ఆయా సర్కిళ్లకు చెందిన అధికారులు వ్యాపారులకు నోటీసులను పంపారు. వ్యాపారుల మెయిల్‌లకు అధికారులు విడతల వారీగా నోటీసులను పంపుతున్నారు. అనంతరం మెయిల్‌లు సరిగా లేని వ్యాపారులకు ఉత్తరాల ద్వారా గానీ నేరుగా గానీ నోటీసులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. వరంగల్ డివిజన్ కార్యాలయ పరిధిలోని 11 సర్కిళ్లలో దాదాపుగా 3000 మంది వ్యాపారులకు నోటీసులు అందే అవకాశాలున్నట్లు సమాచారం.

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

సుబేదారి, జనవరి05: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఈవో విజయగోపాల్ ఒక ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. నేటి ఉదయం 11 గంటలకు జెడ్పీ హాల్‌లో సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. సమావేశానికి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆయాశాఖల ఉన్నతాధికారులు, జెడ్పీటీసీలు హాజరుకానున్నారని వివరించారు.

నేరస్తులపై సమగ్ర సర్వే నిర్వహించాలి

■ 12వ తేదీలోగా సమాచారం పంపాలి ■ మేడారం సందర్భంగా ట్రాఫిక్‌పై దృష్టి సారించాలి: సీపీ సుధీర్‌బాబు





సమావేశానికి హాజరైన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు..

నయీంనగర్, జనవరి05: నేర నియంత్రణలో భాగంగా నేరస్తుల సమగ్ర సర్వే నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సంబంధిత అధికారులను సూచించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో పోలీస్ అధికారులతో సీపీ శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం కొత్త తరహాలో నేరస్తుల సర్వేకు ప్రణాళికలను రూపొందించినట్లు వివరించారు. సర్వేలో భాగంగా గత పది సంవత్సరాల నుంచి ఆస్తి నేరాలు, హత్యలు, కిడ్నాప్‌లు, నకిలీ నోట్ల చెలామణి, ప్రశ్నాపత్రాల లీకేజీలు, మానవ అవయవ అక్రమ రవాణా, పేలుడు పదార్థాల అక్రమ రవాణాలతో పాటు, స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో నేరస్తుల సమాచారాన్ని సేకరించి ఈనెల 12వ తేదీలోగా కమిషనరేట్ కార్యాలయానికి పంపించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బంది, అధికారుల రివార్డు ప్రతిపాదనలకు తన వద్దకు తీసుకురావాలన్నారు. మేడారం జాతరకు వెళ్లే వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశముందని, జనగామ నుంచి ఆత్మకూర్ వరకు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా అగ్రంపహాడ్ జాతరకు వెళ్లే దారిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

షిర్డీని పోలిన సాయి మందిరం

- దేశాయిపేటలో కొలువైన దేవతా విగ్రహాలు
- కోట్లాది రూపాయలతో రూపుదిద్దుకుంటున్న ఆలయం
- శతాబ్ది ఉత్సవాలకు సన్నద్ధమవుతున్న కమిటీ


సాయిమందిర నమూనా

పోచమ్మమైదాన్, జనవరి 05: వరంగల్ దేశాయిపేటలోని సాయిధామంలో సాయిబాబా ఆలయం షిర్డీని పోలి ఉండటంతో రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. దాతల సహకారంతో రూపుదిద్దుకుంటున్న ఆలయం పూర్తి దశకు చేరుకుంది. దీంతో ఈ ఏడాది జూలై 27 నుంచి పక్షం రోజులపాటు సాయి శతాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ శ్రీకృష్ణకాలనీకి చెందిన త్రోవగుంట వెంకటరమణశర్మ ఆలోచనతో సాయి మందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

వియత్నాం నుంచి శిల..

షిర్డీలో కొలువైన ఉన్న సాయిబాబా విగ్రహాన్ని మలిచిన శిల్పి వంశస్తులచేతనే ఇక్కడ విగ్రహాన్ని తయారు చేయించాలని సంకల్పించారు. నాడు షిర్డీ సాయినాథుడి విగ్రహాన్ని రామ స్వరూప్ భరద్వాజ్ ఇటలీలో తయారు చేశారు. ఇప్పుడు ఆయన మనవడు మహేంద్ర భరద్వాజ్ అడ్రస్ సేకరించి, వియత్నాంలో కొనుగోలు చేసిన శిలను జైపూర్‌కు తీసుకవచ్చి సాయినాథుడి స్వరూపాన్ని మలుస్తున్నారు. రూ.7లక్షలు ఖర్చు చేసి 6 ఫీట్ల 2 అంగులాల వరకు తీర్చిదిద్దారు. అనంతరం షిర్డీలోని భగవాన్ సాయి చెంత పూజలు చేయించి, ఓరుగల్లుకు తీసుకొచ్చారు. దేశాయిపేటలోని మెగా లక్ష్మి టౌన్‌షిప్ పక్కన విశాలమైన 1400 గజాల స్థలంలో నిర్మించనున్న ఆలయానికి సాయిబాబా విగ్రహాన్ని తరలించారు. 2015 ఫిబ్రవరి 25న శారధా పీఠాధిపతి స్వ రూపానంద సరస్వతి, వైదిక నిర్వహణ పాలకుర్తి నృహింహారామ సిద్ధాంతి, భద్రకాళి శేషుచే విగ్రహ ప్రతిష్టను గావించారు.


సాయిబాబా విగ్రహం

షిర్డీని పోలిన నిర్మాణాలు, విగ్రహాలు

మహారాష్ట్రలో ఉన్న షిర్డీ సాయినాథుని దర్శించుకోలేని భక్తులు ఇక్కడే కొలువై ఉన్న సాయినాథుడిని మనసారా మొక్కుకునే విధంగా విగ్రహాలను, నిర్మాణాలను చేపడుతున్నారు. వాస్తు ప్రకారం ఆలయ నిర్మాణంతో పాటు విగ్రహాలను సైతం ప్రతిష్టిస్తున్నారు. ముఖ్యంగా ఆగ్నేయంలో ద్వారకామయి ఏర్పాటు చేశారు. ఇందులో షిర్డీలో పోలిన విధంగా సాయిబాబా విగ్రహాలను తయారు చేశారు. అలాగే నాటి ఇసుర్రాయి, గుర్రం, పులి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ధ్యాన మందిరంపై 14 ఫీట్ల ఎత్తులో సాయినాథుడి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. ముఖ్యంగా ఈ ఆలయంలో సాయినాథుడిని నేరుగా తాకి దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇతర ఆలయాలు..

సాయిబాబాతోపాటు ఇతర దేవుల్ల దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఇప్పటికే కాకతీయుల కాలం నాటి శివాలయం, ఆంజనేయస్వామి విగ్రహం, నాగమయ్య, బద్ధి పోచమ్మ, వినాయకుడు, నవగ్రహాలు కొలువై ఉన్నాయి. అలాగే సాయి విగ్రహం చేరువలో చుట్టూరా ఏపీ పీఠాపురంలో ఉన్న శ్రీపాద వల్లభుడు, కర్నాటకలోని గానుగపురంలో ఉన్న నృసింహా సరస్వతీ, మహారాష్ట్ర హుమ్నాబాద్‌లో ఉన్న మాణిక్య ప్రభు విగ్రహం, అక్కల్‌కోటలో ఉన్న స్వామి సమర్థ విగ్రహాలతో పాటు దత్తాత్రేయస్వామి, సుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఏడాది చివరి వరకు అష్టలక్ష్మి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు కమిటీ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే క్రమంలో పత్యేకంగా మొదటి అంతస్తులో ధ్యాన మందిరం రూపుదిద్దుకుంటుంది. శాశ్వతంగా ఉండే గోశాల నిర్మాణం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు గోవులను తీసుకువచ్చి బాగోగులు చూస్తున్నారు.

శతాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు

సాయిబాబా సమాధి అయి వందేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో సాయి శతాబ్ది ఉత్సవాలను జూలై 12 నుంచి 27 వరకు 15 రోజులుపాటు నిర్వహించనున్నారు. వరంగల్, హన్మకొండ, కాజీపేటలోని ప్రధాన కూడళ్లల్లో మహా అన్నదానం, రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం, మరో రెండు రోజులు రక్తదాన శిబిరాలు, వేద పండితుల సన్మానం, టెన్త్ క్లాస్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో వస్త్రదానం, గోశాలలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఆలయ కమిటీ, దాతల సహకారంతో..

ఆలయ కమిటీతోపాటు దాతల సహకారంతో సాయిబాబా మందిరం వేగంగా అభివృద్ధి చెందుతుంది. దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సముదాయానికి ఇప్పటికీ రూ.2 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం కమిటీ చైర్మన్‌గా త్రోవగుంట వెంకటరమణ, సెక్రటరీగా తాటిపల్లి లింగమూర్తి , కోశాధికారిగా తోట శంకర్‌రావు, సోల రవి, మార్గం నాగరాజు, జూలూరి సదానందం, చింతం మధుసూదన్, బెలిదె లక్ష్మణ్, ఆడెపు వెంకటేశ్వర్లు ఉన్నారు.

సీకేఎంలో పార్కింగ్ ఫీజు

వాహనదారుల నుంచి వసూలు

అభివృద్ధి కోసమే అంటున్న అధికారులు

వరంగల్ చౌరస్తా, జనవరి 05: వరంగల్ సీకేఎం దవాఖానలో నూతన సంవత్సర కానుకగా పార్కింగ్ బాదుడు ప్రారంభించారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు దవాఖానకు వస్తుంటాయి వాటిని సరైన పద్ధతిలో ఏర్పాటు చేసుకునే వీలు కల్పించకుండా పార్కింగ్ ఫీజులు వసూళుల చేపట్టడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ దవాఖానాల్లో పార్కింగ్ ఫీజు వసూళు చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై దవాఖాన సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకొని, ఉన్నతాదికారుల అనుమతులు పొందినట్లు తెలిపారు. పార్కింగ్ ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని దవాఖాన అభివృద్ధికి ఉపయోగించనున్నట్లు ఆయన వెల్లడించారు.

అంబులెన్స్‌లకు కష్టమే..

వరంగల్ సీకేఎంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ మూలంగా అంబులెన్స్ రాకపోకలకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయి. పేషెంట్ల బంధువులు సేదతీరడానికి, ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయడానికి షెడ్ నిర్మాణం ద్వారా దవాఖానాలో కొంత స్థలాభావం ఏర్పడింది. ఈక్రమంలో లోనికి వెళ్లిన అంబులెన్స్ తిరిగి వెనక్కి రావడానికి ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించడం సరైంది కాదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. అసలు వాహనాలను లోనికి అనుమతించకుండా, రోడ్డు మీద దవాఖాన గోడకు ఆనుకొని ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన షాపులను, ఆటోస్టాండ్‌ను తొలగించాలని పలువురు కోరుతున్నారు. గోడ పొడవునా పార్కింగ్‌కు స్థలం ఏర్పాటు చేసినట్లుయితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని వారు పేర్కొంటున్నారు.


దవాఖాన ఆవరణలో పార్కింగ్ చేసిన వాహనాలు

డిప్యూటీ సీఎంను కలిసిన కట్టయ్య

కరీమాబాద్, జనవరి 05: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన బొమ్మల్ల కట్టయ్య శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితోపాటు ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ను కలిశారు. పదవి రావడానికి సహకరించినందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మల్ల అంబేద్కర్, ఎనమల్ల చేరాలు, ఎరుకల మహేందర్ పాల్గొన్నారు.

కట్టయ్యకు ప్రదీప్‌రావు అభినందన

రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన బొమ్మల్ల కట్ట య్యను కరీమాబాద్‌లోని ఆయన నివాసంలో టీఆర్‌ఎస్ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బండి వీర న్న, అయ్యప్ప, అంబేద్కర్ పాల్గొన్నారు. 21వ డివిజన్‌కు చెందిన పలు సంఘాల నాయకులు కట్టయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.


కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కట్టయ్య

సేవా కార్యక్రమాలు ప్రారంభించిన మేయర్

విద్యార్థినులకు సామగ్రి అందజేత

వరంగల్ చౌరస్తా, జనవరి 05: వరంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 101 సేవా కార్యక్రమాలను మేయర్ నన్నపునేని నరేందర్ శుక్రవారం ప్రారంభించారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని ఎస్ఎన్ఎం క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థినులకు వాటర్ గీజర్లు, సైకిళ్లు, బ్యాట్మింటన్ బ్యాట్‌లు అందించారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు తమ సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ సంపత్‌రెడ్డి, వైస్ గవర్నర్ జాన్‌బన్నీ, రీజినల్ చైర్మన్ తాళ్ల రవి, రాజేశ్, క్లబ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, జిల్లా చైర్మన్ సుధీర్ పాల్గొన్నారు.

ఉచిత పరీక్షలు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా రీజినల్ చైర్మన్ డాక్టర్ తాళ్ల రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 20 మంది మహిళలకు జేపీఎన్ రోడ్‌లోని ఎస్ఆర్ డయాగ్నసిస్‌లో స్కానింగ్ నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

మట్టెవాడ: లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. 101 కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం దుస్తులు, దుప్పట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో కంటి పరీక్షలు, బాలాజీ హాస్పిటల్‌లో ఎముకల సాంద్రత పరీక్షలు, క్యూర్‌వెల్ దవాఖానలో గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు, ప్రోటీన్స్ పౌడర్ పంపిణీ, ఏవీవీ విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన, వరంగల్ దవాఖాన ఆధ్వర్యంలో షుగర్, ఛాతి సంబంధిత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో సుధీర్‌కుమార్, పవన్‌కుమార్, క్రాంతికుమార్, రాకేశ్‌కుమార్, దినేశ్‌కుమార్, నర్సింహారావు, చందర్, నారాయణరావు పాల్గొన్నారు.



విద్యార్థినులకు సామగ్రి అందిస్తున్న మేయర్ నరేందర్, దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

దసరా ఉత్సవాల కోసం స్థలం ఏర్పాటు

ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

కాశీబుగ్గ, జనవరి 05: నగరంలోని కాశీబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఓసిటీ ప్రాంతంలో తప్పకుండా స్థలం కేటాయిస్తామనని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని కలిశారు. ఓసిటీలోని ఉత్సవాలు నిర్వహించే స్థలాన్ని అమ్మేందుకు కుడా అధికారులు వేలం పా టలు నిర్వహిస్తున్నారని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఉత్సవాలను నిర్వహించేందుకు శాశ్వతంగా స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వేలం పాటలు నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే కమిటీ కోసం కమ్యూనిటీహాల్ కూడా నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కార్పొరేటర్ రామా బాబురావు, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఓంప్రకాష్‌కోలారియా, లక్ష్మణ్, హరిశంకర్, సత్యానారాయణ, నాగరాజు, రంజిత్, రాజు, పవన్, యాదగిరి, కిరణ్, బాలమోహన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న కాశీబుగ్గ దసర ఉత్సవ కమిటీ

అండర్ బ్రిడ్జి ప్రాంతం పరిశీలన

వరంగల్ చౌరస్తా: వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతాన్ని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శుక్రవారం పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రైల్వే అండర్ బ్రిడ్జిని విస్తరించనున్నారు. అందుకు సంబంధించి పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందు కోసం జనవరి మూడో వారంలో రాష్ట్ర, కేంద్ర మంత్రులు రానున్నట్లు సమాచారం. అందుకు సంబంధించిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన చర్యలను పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

కరీమాబాద్: ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్యే కొండా సురేఖ చిత్రపటాలతో టీఆర్ఎస్ నాయకుడు బత్తుల కుమార్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, టీఆర్ఎస్ నాయకులు ఎలగందుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్

సరితను భారీ మెజార్టీతో గెలిపించాలి

44వ డివిజన్‌లో టీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మట్టెవాడ, జనవరి 05: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్‌లో ఉప ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా టీఆర్ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరితను అత్యధిక మెజార్టీతో గె లిపించాలని కోరుతూ 27వ డివిజన్ కార్పొరేటర్ వద్దిరాజు గణేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచర్ల రాము, సుంకరి రఘురాజ్‌తోపాటు కార్పొరేటర్ డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. టీఆర్ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గణేశ్ కోరారు. ఆయనతో పాటు వివిధ డివిజన్ల నుంచి వచ్చిన టీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నాయి.



మాట్లాడుతున్న డాక్టర్ జ్యోతి

సంస్కృతికి ప్రతీక రంగవల్లులు

మట్టెవాడ, జనవరి 05: తెలుగుదనాన్ని ప్రతిబింబేంచివి రంగవల్లులని కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి అన్నారు. ఇతిహాస ప్రచార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బట్టల బజార్‌లోని బాలానగర వేంకటేశ్వరాలయంలో పాఠశాల వి ద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మా ట్లాడారు. సంప్రదాయ బద్ధమైన ముగ్గులను భావితరాలకు అందించే ప్రయత్నంలో విద్యార్థినిలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పరాశరం శ్రీనివాసాచార్యులు, మిద్దెల రంగనాథ్, గందె శ్రీనివాసులు, గందె గోవిందరాజులు, తోట మధుమతి, తౌనుపునూరి అశోక్, గన్ను వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, శ్రీధరాచార్యులు, బజ్జూరి వేణు, ఇరుకుళ్ల రమేశ్, ఆరుట్ల శేషాచార్యులు, శ్రీనివాస్, మంతెన సరిత పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా తమ్మిశెట్టి విజయ, వెల్లంకి సంధ్య వ్యవహరించారు.

రేపు విశ్వకర్మ వివాహ పరిచయ వేదిక

పోచమ్మమైదాన్, జనవరి 05: విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7న ఆదివారం కొత్తవాడ వాసవీకాలనీలోని రైజింగ్‌సన్ హైస్కూల్‌లో విశ్వకర్మ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మ వరుడు, వధువుతోపాటు తల్లిదండ్రులు పాల్గొనాలని ఆయన సూచించారు. వివరాలకు సెల్‌నెంబర్ 9848199744లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

కరీమాబాద్, జనవరి 05: అన్ని ఉద్యోగాల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని కార్పొరేటర్ మేడిది రజిత అన్నారు. శుక్రవారం బీరన్నకుంటలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దున్నాల శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని హెచ్‌ఎం ఉపాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మేడిది రజిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివాన్నరు. అనంతరం శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దొనికెల శ్రీకాంత్, వనం కిరణ్, సరళారెడ్డి, శోభారాణి, సరళాకుమారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుదర్శన్, రమేశ్, కలీం, నరేందర్, శైలజ, విజయ, పాషా, పావని, కరుణ, సునీత, కృష్ణ పాల్గొన్నారు.



శ్రీనివాసరావు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

స్వయంఉపాధి పొందాలి

పోచమ్మమైదాన్, జనవరి 05: ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని స్టాండింగ్ కమిటీ మెంబర్, డివిజన్ కార్పొరేటర్ యెలుగం లీలావతి అన్నారు. వరంగల్ 28వ డివిజన్ కొత్తవాడలోని కమ్యూనిటీహాల్‌లో కాకతీయ స్లమ్ సమాఖ్య ఆరో వార్షికోత్సవ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు పథకాల ద్వారా నిధులను మంజూరు చేస్తున్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డివిజన్‌లో కుటీర పరిశ్రమల ఏర్పాటుకు మహిళలు మందుకు వస్తే, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు యెలుగం సత్యానారాయణ, సీఈవో రమ, ఆర్‌పీ రేణుక, అధ్యక్షురాలు మేర్గు సుజాత, రేణుక, నవత, రాజేశ్వరి, సావిత్రి, సరస్వతి, లక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ యెలుగం లీలావతి

వీఆర్ఏ హంతకులను కఠినంగా శిక్షించాలి

కరీమాబాద్, జనవరి 05: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో వీఆర్ఏ బోయిని సాయిలును హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. వీఆర్ఏ హంతకులను శిక్షించాలని కోరుతూ శుక్రవారం వీఆర్ఏ సంఘం ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు బొల్లెపెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీటీ వెంకటస్వామి మాట్లాడుతూ ఉద్యోగులపై దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధ ర్, ఆర్ఐ మందు చంద్ర, ఏఆర్ఐ సురేశ్, వీఆర్వోలు శ్రీనివాస్, చిరంజీవి, కిశోర్, వీఆర్ఏలు శ్యాంసుందర్, సదానందం, విశ్వేశ్వర్, వెంకన్న, గోపాల్, విక్రమ్, క్రాంతి, ప్రమీల, రమేశ్, యా కమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

అయుత ధర్మదీక్షకు అనుమతి ఇవ్వండి

కరీమాబాద్, జనవరి 05: 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించనున్న అయుత ధర్మదీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం వరరంగల్ మహానగరపాలక సంస్థ మేయర్ నన్నపునేని నరేందర్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుపోతానన్నారు. కార్యక్రమంలో దొడ్డిపాటి హరికుమార్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, జీవన్, విజయ్, చార్లెస్, అహ్మద్, ప్రవీణ్, గపూర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవిలో జాతీయస్థాయి విద్యార్థి సదస్సు

కరీమాబాద్, జనవరి 05: బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న జాతీయస్థాయి విద్యార్థి సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఐఈఈఈ ఆల్ హైదరాబాద్ కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సును సంస్థ జాతీయ చైర్మన్ మోహన్‌రాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బాలప్రసాద్, ప్రొఫెసర్ శర్మ, సత్యపాల్‌రెడ్డి, ప్రసాద్‌రావు, శివశర్మ, ప్రసాద్, శ్రీదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఎల్బీ'లో కళాశాల స్థాయి క్రీడాపోటీలు

మట్టెవాడ, జనవరి 05: వరంగల్ ములుగురోడ్‌లోని ఎల్బీ కళాశాల వార్షికోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలను శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ప్రారంభించారు. ఇంటర్ విభాగంలో ఈ పోటీలను 11 వరకు నిర్వహించనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ, బాల, బాలికలకు వేర్వేగా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మనాభరావు, ఎస్వీ రమణారెడ్డి, సీహెచ్ రవీందర్, హింగే రాజేశ్వర్‌రావు, లలిత, మధుకర్‌రావు, రత్నాకర్, అధ్యాపకులు డాక్టర్ రాజేందర్‌రెడ్డి, డాక్టర్ సదానందం పాల్గొన్నారు.

శంకరమఠంలో గణపతికి ప్రత్యేక పూజలు

పోచమ్మమైదాన్, జనవరి 05: సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీశృంగేరి శంకరమఠంలో శక్తి గణపతికి శుక్రవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో గణపతికి ఫల, పంచామృతాలతో అభిషేకం జరిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

హన్మకొండ, నమస్తేతెలంగాణ: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ హామీ ఇచ్చారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, ఉత్తర్వుల పుస్తకాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్కార్‌బడులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు పాటుపడాలని కోరారు. జిల్లాను పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో హన్మకొండ ఎంఈవో వీరభద్రునాయక్, ఎస్టీయూ అధ్యక్షుడు సదయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, నాయకులు రవి, సుధాకర్‌రెడ్డి, రమేశ్, అంబా ప్రసాద్, రమేశ్, అన్వర్, శ్రీహరి, సురేశ్, గణపతి, రవీందర్, శేషాచారి, కిషన్, శివకోటి, తిలక్, శ్రీధర్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్


మాట్లాడుతున్న వేజ్‌బోర్డ్ చైర్మన్ గోవర్ధన్

ప్రభుత్వ పథకాలు కార్మికులకు అందాలి

వేజ్‌బోర్డ్ చైర్మన్ గోవర్ధన్

నిట్‌క్యాంపస్: ప్రభుత్వం కార్మికుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను కార్మికులకే అందేటట్లు చూడాలని కనీస వేతనాల బోర్డు చైర్మన్ గోవర్ధన్ నిట్ అధికారులకు సూచించారు. శుక్రవారం నిట్‌లో ఆయన ఉద్యోగుల వేతనాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఉద్యోగులకు అందాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ, బోనస్‌లు సక్రమంగా అందించాలన్నారు. అనంతరం గతంలో ఉద్యోగుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిట్ రిజిస్ట్రార్ కే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను 15రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. సమీక్షలో కాంట్రాక్ట్ ఉద్యోగుల గౌరవాధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, యూనియన్ నాయకులు కే కరుణాకర్, యాదగిరి, ఎం మల్లేశం, జగదీశ్వర్, అశోక్, పుష్పలీల, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేజంక్షన్‌లో పోలీసుల తనిఖీ

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్‌లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం, ప్రయాణికుల విశ్రాంతి గదులు, తదితర కార్యాలయాలను డాగ్, బాంబ్ స్క్వాడ్‌ల నిపుణులతో తనిఖీలు చేశారు. అలాగే ప్రయాణికుల బ్యాగ్‌లను క్షుణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జీఆర్పీ, ఆర్పీఎఫ్ సీఐలు వెంకటేష్, వీరన్న మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశానుసారం తనిఖీలు చేశామన్నారు.


బ్యాగును తనిఖీ చేస్తున్న పోలీసులు

పార్ట్‌టైం లెక్చరర్ కుటుంబానికి ఆర్థికసాయం

రూ.53 వేలు అందజేసిన ప్రొఫెసర్లు, స్కాలర్స్

సుబేదారి: పదినెలల క్రితం గుండెపోటుతో చనిపోయిన కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్‌మెంట్ పార్ట్‌టైం లెక్చరర్, రీసెర్చ్ స్కాలర్ సంతోష్ కుటుంబానికి అదే డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్స్, స్కాలర్స్ ఆర్థికసాయం అందించారు. శుక్రవారం హన్మకొండ సుబేదారి ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల సోషియాలజీ చాంబర్‌లో ప్రొఫెసర్ టీ శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఐలయ్య మృతుడు సంతోష్ భార్య మధులిక, కుటుంబ సభ్యులకు రూ.53వేలను అందజేశారు. కార్యక్రమం లో ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ఏఆర్ కిష్టయ్య, సోషియాలజీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం శ్రీనివాస్, సుభాష్, రమేశ్, విష్ణువర్ధన్, సాహితి, సుభాష్, రీసెర్చ్‌స్కాలర్స్ అబీబ్, బీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న ప్రొఫెసర్లు, స్కాలర్స్



ఆర్థిక సహాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

అనాథాశ్రమానికి ఆర్థికసాయం అందించాలి

కాజీపేట: అనాథ వృద్ధులకు ఆశ్రమం కల్పిస్తున్న అమ్మ అనాథ వృద్ధాశ్రమ అభివృద్ధికి దాతలు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ సభ్యుడు శ్రీనివాసరావు అన్నారు. కాజీపేట పట్టణం బాలాజీ నగర్‌లోని అమ్మ అనాథ వృద్ధాశ్రమాన్ని శుక్రవారం క్లబ్ సభ్యులు సందర్శించి ఆర్థికసాయం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. వృద్ధులకు సేవలు అందిస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు అమ్మ శ్రీదేవిని సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో కోదండపాణి, ఆశ్రమ వ్యవస్థాపకుడు శ్రీదేవి, సభ్యులు గడ్డం కేశవమూర్తి, రవికిశోర్, కాసువాణి, జయశ్రీ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఆటో సర్వీస్‌లో ఉచిత శిక్షణ

న్యూశాయంపేట: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఆటో సర్వీస్ టెక్నీషియన్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ప్రధానమంత్రి కౌసల్ కేంద్ర యూత్ ట్రైనింగ్ సెంటర్ బాధ్యుడు నడిపెల్లి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో వసతి, భోజన సదుపాయం కూడా ఉంటుందని, శిక్షణ అనంతరం రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఆపై విద్యార్హతలు కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు కోసం పదో తరగతి మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపర్చి అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9603038565 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పరిశోధక విద్యార్థి నరేందర్‌నాయక్‌కు డాక్టరేట్

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ పరిశోధకుడు ధరావత్ నరేందర్‌నాయక్‌కు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొ.ఎస్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ప్రొ.డీ సక్రియ పర్యవేక్షణలో 'వర్కింగ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ ఫార్మా కంపెనీస్- ఏ సెలెక్ట్ స్టడీ' అనే పరిశోధక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్‌ను ప్రకటించినట్లు వివరించారు.



డాక్టర్ విశ్వనాథరావు మృతి తీరని లోటు..


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్యవర్గం

కాజీపేట, జనవరి 05: డాక్టర్ వొడితెల విశ్వనాథరావు మృతి కాజీపేట పట్టణానికి, స్థానిక ప్రజలకు తీరని లోటని మల్లికార్జునస్వామి దేవాలయ చైర్మన్ గంపా సాంబమూర్తి అన్నారు. కాజీపేట పట్టణ చౌరస్తా సమీపంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ముఖ ద్వారం వద్ద శుక్రవారం ఆలయ కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాథరావుకు నివాళు లర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు చంద్రమోహన్, చంద్రశేకర్, నగేశ్, మాజీ కార్పొరేటర్ రావుల సదానందం, వ్యాపారస్తులు అనగాం యాదగిరి, రఘు, మహేందర్, సతీశ్, విజయ్‌కుమార్, యుగేందర్, అశోక్, ప్రకాశ్ పాల్గొన్నారు.

రోస్టర్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలి

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూలోని ప్రభుత్వ పాలనా శాస్త్రంలో రోస్టర్ ప్రాతిపదికన నోటిఫికేషన్ జారీ చేసి నియామకాలను చేపట్టాలని ప్రభుత్వ పాలనా శాస్త్ర పరిశోధకులు అన్నారు. విభాగంలో డీసీ అవకతవకలపై పరిశోధకులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్. కే పురుషోత్తంకు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో డా. సర్దార్, శ్యాంసుందర్‌రెడ్డి, వీరస్వామి, నాగరాజుపటేల్, సురేశ్, నర్సింగం, భరత్, రామయ్య, వహీద్, రవి, అనిల్, పాషా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇస్తున్న పరిశోధకులు

కేయూలో ఎన్ఎస్‌యూఐ సభ్యత్వ నమోదు

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కేయూలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టినట్లు కేయూ ఇన్‌చార్జి అలువాల కార్తీక్ తెలిపారు. ఎన్ఎస్‌యూఐ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమలేష్, నెల్సన్, వెంకటేష్, సునీల్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు అవార్డుల ప్రదానోత్సవం

న్యూశాయంపేట: నాగేశ్వర్‌రావు ఫౌండేషన్ ఇన్‌స్టిట్యూట్(ఎన్ఆర్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నవంబర్‌లో నిర్వహించిన ఎన్ఆర్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం సుబేదారిలోని తుషార హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు చిలువేరు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను ముఖ్యఅతిథులు బాలకృష్ణ, మురళీధర్, రమేశ్‌బాబు ప్రదానం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు నాగేశ్వర్‌రావు, నరసింహారావు, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న కేయూలో క్యాంపస్ నియామకాలు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సీపీ ఆక్వాకల్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , చెన్నై వారు ఈనెల 9న క్యాంపస్ నియామకాలు చేపట్టనున్నట్లు విభాగాధిపతి డాక్టర్ పీ శ్రీనివాస్ తెలిపారు. ఈ నియామకాలకు 2016-17 విద్యా సంవత్సరంలో ఎంఎస్సీ బయోటెక్నాలజీ, జువాలజీ, మైక్రోబయాలజీ పూర్తి చేసిన పురుష అభ్యర్థులు మాత్రమే తమ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని పేర్కొన్నారు.

కేయూలో పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కేయూలో రాజనీతి శాస్త్రంలో పీజీ మొదటి, మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు కాకతీయ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రచించిన పుస్తకాలను త్రివేణి కోచింగ్ సెంటర్ వారు ఉచితంగా అందజేశారు. కేయూలో పలు పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు 15 సంవత్సరాలుగా పుస్తకాలను అందజేస్తున్నట్లు రాజనీతి శాస్త్ర బీవోఎస్ ప్రొ. జీ వీరన్ననాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సత్యానారాయణ, సంజీవరెడ్డి, పరిశోధక విద్యార్థులు కొప్పుల మల్లేశాన్ని అభినందించారు.

మ్యాథ్స్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో 'తేజస్వీ' ప్రతిభ

హన్మకొండ,నమస్తేతెలంగాణ: అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో మ్యాథ్స్ స్కాలర్‌షిప్ ఎబిలిటీ టెస్ట్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ర్టాల్లో గత నెల నిర్వహించగా హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ పీ చంద్రశేఖర్ తెలిపారు. టీ హర్షిణ్, డీ దీపక్ రాష్ట్రస్థాయి మూడో ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులు శశిధర్, రవీందర్, లక్ష్మణమూర్తిని ఆయన అభినందించారు.

రేపు రజక మహాసభ

కాజీపేట: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని హైదరాబాద్ సరూర్ నగర్‌లో ఈనెల7న రజక మహాసభను నిర్వహించనున్న, సభను విజయవంతం చేయాలని ఓం నమః శివాయ రజక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు తిరుపతి కోరారు. కాజీపేట రైల్వేజంక్షన్ ఆవరణలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సారయ్య, అశోక్, సారంగపాణి, తిరుపతయ్య, నర్సింగ్, చేరాలు, పోచయ్య పాల్గొన్నారు.

హమారా వరంగల్

ntnews.com ntwarangal.com



కొండా మురళికి డైరీని అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

పీఆర్టీయూ భవన నిర్మాణానికి కృషి

ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: వరంగల్ రూరల్ జిల్లా పీఆర్టీయూ సంఘం భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు హామీ ఇచ్చారు. పీఆర్టీయూ టీఎస్ రూరల్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఎడ్ల ఉపేందర్‌రెడ్డి హన్మకొండ రాంనగర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సంఘం డైరీని అందజేశారు. ఈ సందర్భంగా వారు సంఘం భవన ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ అన్ని జిల్లా కార్యాలయాలకు సమీపంలో స్థలం కేటాయించి ఎమ్మెల్సీ నిధుల నుంచి నిర్మాణ వ్యయాన్ని అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మండల తిరుపతిరెడ్డి, వడ్డేపల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

'అతిథి'లో దుప్పట్ల పంపిణీ

నయీంనగర్: కేయూ రోడ్డులోని అతిథి మనోవికాస కేంద్రంలోని వృద్ధులకు, పిల్లలకు నగరంలోని రెడ్ ఎఫ్‌ఎం ఉద్యోగులు శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఆశ్రమాల్లో ఉంటున్న వృద్ధులకు, పిల్లలకు చలికాలంలో రక్షణ కల్పించడానికి 'చల్లని మనస్సు' అనే పేరుతో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉద్యోగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రామమ్ చిట్‌ఫండ్ యజమాని సుధాకర్, రోటరీ క్లబ్ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి, గిరిబాబు, రేడియోజాకీలు విక్కీ, సుబోధ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

నయీంనగర్: హసన్‌పర్తి మండలంలోని మడిపెల్లిలో ఓ బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రూ.75 వేల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు దాడి చేశామని, బెల్టుషాపు నిర్వాహకుడు తాజొద్దీన్‌పై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్సై సుధాకర్ తెలిపారు.

ఆర్పీఎఫ్ ఠాణాకు మహిళా కానిస్టేబుల్స్..

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్‌లోని రైల్వే ఆర్పీఎఫ్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు శుక్రవారం విధుల్లోని చేరినట్లు ఆర్పీఎఫ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరన్న తెలిపారు. రైళ్లలో ఎస్కార్ట్ విధులను నిర్వర్తించేందుకు ఏడుగురు మహిళా ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లను రైల్వే అధికారులు ఢిల్లీ నుంచి కాజీపేట రైల్వేజంక్షన్‌కు బదిలీ చేశారని వివరించారు.

కరపత్రాల ఆవిష్కరణ

నయీంనగర్: ఎన్‌ఎస్‌యూఐ సభ్యత్వ నమోదు కరపత్రాలను నేషనల్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి నగక్ కొట్టాయం, రాష్ట్ర ఇన్‌చారి మధు యాదవ్ ఆరోరా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కార్తీక్, సతీశ్, శ్రీచరణ్‌రెడ్డి, కల్యాణ్, కేయూ ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు కమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాపు ప్రతాప్ నియామకంపై హర్షం

కాజీపేట: షెడ్యూల్డ్ కులాల హక్కుల సాధికారత సంస్థ గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాజరాపు ప్రతాప్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మైనారిటీ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు ఆ విభాగం నాయకులు శుక్రవారం కాజీపేటలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు హనుకాంత్, సారయ్య, ఉప్పలయ్య, సుభాష్, సులోచన, భాగ్యమ్మ, లలిత, స్వరూప, మరియమ్మ, బాలామణి, బాబు, డానియల్, అమ్మద్, జాకీర్‌పాషా, విధుల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'ఆదివాసీలకు అవకాశాలు కల్పించాలి'

హన్మకొండ, నమస్తేతెలంగాణ: ఆదివాసీలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర నాయకుడు వాసం ఆనంద్‌కుమార్ కోరారు. కేయూలో ఆదివాసీ విద్యార్థి సంఘం సమావేశం చుంచు విజయ్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్నిఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరం ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్, కార్యదర్శులుగా స్రవంతి, మౌనిక, సునీత, ప్రసాద్, శంకర్, నరేశ్, తిరుపతి, కోశాధికారిగా రవిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో వెంకన్న, తిరుపతి, నెహ్రూ, రమేశ్ పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

డిప్యూటీ సీఎం కడియం, మేయర్ నరేందర్‌కు వినతి

హన్మకొండ, నమస్తేతెలంగాణ: వరంగల్ జిల్లాలోని ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మేయర్ నన్నపునేని నరేందర్‌కు ఎయిడెడ్ ఉపాధ్యాయుల జాక్ నాయకులు కడియం నివాసం వద్ద శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్యశ్రీ, మెడికల్ రియింబర్స్‌మెంట్, హెల్త్‌కార్డులు వంటి ఎలాంటి భద్రత లేదని వారు విన్నవించినట్లు, దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా సమస్యలను పరిష్కరించాలని వారు వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ కన్వీనర్ తన్వీర్, వీరయ్య, శ్రీధర్, వెంకటేశ్వర్‌రావు, సోమయ్య, పూర్ణచందర్, మనోజ్, కృపాకర్, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్‌రావు, తిరుపతి, జహంగీర్, రమణారెడ్డి, రాజు, జనార్దన్‌లతోపాటు ఎయిడెడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులు

'భాగ్యనగర్'లో గర్భిణికి పురిటినొప్పులు

కాజీపేట రైల్వేస్టేషన్‌లో దింపి 108లో దవాఖానకు తరలించిన అధికారులు..

కాజీపేట: భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న నిండు గర్భిణికి పురిటినొప్పులు వచ్చిన సంఘటన కాజీపేట రైల్వేస్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. రైల్వే అధికారులు వెంటనే వెంటనే 108కు సమాచారం ఇచ్చి దవాఖానకు తరలించారు. అధికారు లు, 108 సిబ్బంది కథనం ప్రకారం.. హైదరాబాద్‌లో నివాసముండే లావణ్య అనే నిండు గర్భిణి తన పుట్టింట్లో రేచినికి తన భర్త శశికాంత్, తండ్రితో కలిసి సికింద్రాబాద్ నుంచి బల్లార్షకు వెళ్లే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరారు. భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టేషన్ ఘన్‌పూర్ దాటగానే లావణ్యకు పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో రైలులోని తోటి ప్రయాణికులు 108 వాహనానికి సమాచారం అందించినట్లు తెలిపారు. రైలు కాజీపేట రైల్వే జంక్షన్‌కు చేరుకోగానే లావణ్యను అధికారులు అప్పటికే స్టేషన్ ముందు సిద్ధంగా ఉన్న 108 వాహనం ద్వారా మిషన్ ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు.

అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే దాస్యం అభినందనలు



అవార్డుగ్రహీతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే

రెడ్డికాలనీ: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రీబాయి పూలే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డులు 50వ డివిజన్ నాయకులు ఇమ్మడి శ్రీదేవి, 49వ డివిజన్ నాయకురాలు పెండ్యాల రత్నమాలకు లభించాయి. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కార్పొరేటర్లు దాస్యం విజయ్‌భాస్కర్, వీరగంటి రవీందర్ అభినందించారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలి

భీమారం: ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి నిరంతర శిక్షణ అవసరమని కేయూ ప్రొఫెసర్ భవానీప్రసాద్ అన్నారు. భీమారం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం 'జాబ్ రెడినెస్' అనే అంశంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మహేంద్ర ప్రైడ్ స్కూల్ ప్రతినిధి రాహుల్ షా, కిట్స్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'కిట్స్'లో ప్లేస్‌మెంట్

కిట్స్ కాలేజీలో సియాంట్ సాఫ్ట్‌వేర్ కంపనీ వారు శుక్రవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. కంపనీ ప్రతినిధులు అహ్మద్, పాయల్ గుప్తా విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించారు. ఎంపకైన విద్యార్థుల జాబితాను అందచేస్తామని తెలిపారు.

'ఫాతిమా'లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

న్యూశాయంపేట: కాజీపేట ఫాతిమా బాలికల ఉన్నత పాఠశాల 1990-91సం వత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సుబేదారిలోని హరిత హోటల్‌లో శుక్రవారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఫాతి మా పాఠశాలకు సందర్శించారు. గురువుల ను కలిసి పాదాభివందనం చేశారు.



రాపర్తి సురేష్‌కు సావిత్రీబాయి పూలే అవార్డు

నయీంనగర్: టీబీ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న బొక్కలగడ్డకు చెందిన రాపర్తి సురేష్‌కు సావిత్రీబాయి పూలే అవార్డు లభించింది. ఈనెల 3న అంబేద్కర్‌భవన్‌లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పూలే సాంఘిక సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వర్‌రావు, చేతు ల మీదుగా అవార్డు అందుకున్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జంపాల కృష్ణమూర్తి, ఎండీ యాకుబ్‌పాషా, టీఎన్జీవో సెక్రటరీ గాండ్ల అనురాధ పాల్గొన్నారు.

రజక పోరుగర్జనకు తరలిరావాలి

న్యూశాయంపేట: జనవరి7న హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని స్టేడియంలో నిర్వహించనున్న రజక పోరు గర్జన సభకు తరలిరావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక సంఘం నాయకుల పిలుపునిచ్చారు. రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని శ్రీలక్ష్మి చేస్తున్న పాదయాత్ర 31జిల్లాను పూర్తిచేసుకొని 7న పోరుగర్జన సభకు చేరుకుంటుందని తెలిపారు. రజక పోరుగర్జన సభకు ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పున్నం రవి, కార్యదర్శి యాదగిరి, యూత్ అధ్యక్షుడు దయాకర్ పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరించిన డీఈవో

హన్మకొండ,నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన 2018 డైరీ, అధ్యాపక దర్శినిలను డీఈవో నారాయణరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సోమశేఖర్, వెంకటరెడ్డి, రవీందర్‌రాజు, పెండెం రాజు, విద్యాదేవి, సదాశివారెడ్డి, సృజన్‌ప్రసాద్, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్, లింగారావు, లింగమూర్తి, దావూ, మహేశ్, కృష్ణ, సుదర్శన్‌రావు, రాజేంద్రప్రసాద్, కరుణాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న డీఈవో

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ట్రైబల్ వెల్ఫేర్ ఏటీడీవో నారాయణ

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2. what is the average velocity?

A) Average speed = $\frac{\text{Total distance}}{\text{Total time}}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^0$

Magnitude of resultant

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$


R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos60}$

R = ≡ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^0}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (2+4)i + (4+4)j + (10+14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g).

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^0$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot7\cdot24\cos90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

పొడిగిస్తే ముప్పే..!

- పత్తి తొలగింపునకు ముగిసిన గడువు
- పంటకాలం కుదిస్తేనే మేలు
- గులాబీ పురుగు ఉధృతిపై ఆందోళన
- ప్రమాదకర స్థాయిని దాటిన మహమ్మారీ..
- తెల్ల బంగారం సాగుపై నీలినీడలు
- జాగ్రత్తలు పాటిస్తేనే భవిష్యత్‌కు మనుగడ



పత్తిలో గులాబీ రంగు పురుగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

వరంగల్ సబర్బన్, నమస్తే తెలంగాణ : వెనకటి సాంప్రదాయక పంటలను వెనక్కు నెట్టి పత్తి పంట ముందుకు దూసుకు వచ్చింది. మూడు దశాబ్దాల క్రితం జిల్లాలోకి ప్రవేశించి రైతుల పాలిట తెల్ల బంగారంలా ప్రసిద్ధికెక్కింది. అనంతర కాలంలో ఇదే పత్తి పంటను ఆశించిన పచ్చపురుగు మూలంగా వేలాది మంది రైతుల ఆత్మహత్యలకు కారణమైంది. ఇక ఈ దశలో పత్తి పంటపై ఆశలు వదులుకుని ఇతర మార్గాలను అన్వేషిస్తున్న సమయంలో 1995లో అమెరికా, 1997లో చైనా, 2002లో మనదేశం బాసిల్లాస్ తురింజెన్సిస్(బీటీ) పేరిట సరికొత్త పత్తి వంగడాలను ప్రవేశపెట్టాయి. దీంతో అప్పటికే అంపశయ్యపైకి చేరిన పత్తి పంటకు మళ్లీ ప్రాణం పోసినట్లయింది. పంట సాగు తిరిగి ఊపందుకుంది. ఇన్నాళ్లుగా రైతుకు వరంగా మారింది. ఎందరో ఆర్థికాభివృద్ధికి దోహదపడింది. ఇలాంటి పత్తికి మళ్లీ ముప్పు వచ్చింది. దీనిపై నాలుగైదేళ్లుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నప్పటికీ పెడచెవిన పెట్టిన రైతాంగానికి ఇప్పుడు చెంపపెట్టులా గులాబీ రంగు పురుగు విజృభించింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలకు వ్యవశాయ శాఖను ఆదేశించింది. ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు, ఇటు శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పత్తి పంట కాలాన్ని పొడిగిస్తే రానున్న ముప్పును వివరించారు. డిసెంబర్ 31లోపు అందరు రైతులు పత్తి క్షేత్రాల్లో పంటను తొలగించుకోవాలని గడువు కూడా విధించారు. అయితే మార్కెట్లో దిన దినం పెరుగుతున్న ధర మాత్రం రైతును పంటను తొలగించుకోవడంలో ఊగిసలాటకు గురిచేస్తోంది.

కాయలను గుల్ల చేసిన గులాబీ

గతేడాది పత్తికి మంచి లాభదాయక ధర రావడంతో ఈసారి మెజారిటీ రైతాంగం పత్తి పంట సాగు వైపే మొగ్గు చూపింది. రికార్డు స్థాయిలో పత్తి పంటను సాగు చేశారు. అనుకున్నట్లుగానే మొదట్లో ఏపుగా పెరిగిన పత్తి చేను కాయ దశకు వచ్చే సరికి చతికిలాపడ్డాయి. ఈ యేడు ప్రతికూల వాతావరణం పంటలపై పలు రకాల పురుగుల ఉధృతికి దోహదపడింది. యేటేటా కొద్ది కొద్దిగా విజృంభిస్తున్న గులాబీ రంగు పురుగు ఈసారి తన పూర్తి స్థాయి తడాఖాను చూపింది. ఎన్ని సార్లు ఎన్ని రకాలుగా పురుగు మందులను రైతులు పిచికారి చేసినప్పటికీ గులాబీ పురుగును మాత్రం అదుపు చేయడం సాధ్యం కాలేదు. కాయలను తొలుచుకుని లోపల తిష్టవేసి పత్తి నాణ్యతపై పెను ప్రభావం చూపే ఈ గులాబీ రంగు పురుగు పంట సాగునే ప్రశ్నార్థకం చేసే స్థాయిలో నష్టం చేసింది. ఏపుగా పెరిగిన పంట చేలను చూసి జిల్లాలో సుమారు 18 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. భారీ స్థాయిలో దిగుబడే వచ్చే అవకాశాలున్నాయని వ్యవసాయ శాఖ సూచనల మేరకు ప్రభుత్వం కూడా రైతులు పత్తి విక్రయాల్లో ఇబ్బందులను ఎదుర్కోకుండా ముందస్తుగానే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)పై ఒత్తిడి తెచ్చి భారీగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే తీరా రైతుల వద్ద పత్తి లేక కొనుగోలు కేంద్రాల అవసరమే లేకుండా ప్రైవేట్ వ్యాపారులే పోటీపడి పత్తిని కొనుగోలు చేస్తున్నారు.


పంట తొలగింపుపై ధరల పెంపు ప్రభావం

పత్తి పంటకు ప్రస్తుతం గులాబీ రంగు పురుగు ప్రధాన శత్రువుగా మారింది. ఏకంగా సాగు మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చింది. ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. అదేవిధంగా అంతర్జాతీయ పత్తి సలహా సంఘం(ఐసీఏసీ) అప్రమత్తమైంది. పత్తి విత్తిన ఆరు నెలల్లోపే కాటన్ పీకింగ్‌ను పూర్తి చేసి పత్తి పంటను తొలగించి కాల్చివేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మనలాగే పత్తిని అధికంగా సాగు చేస్తున్న చైనా, పాకిస్తాన్ వంటి దేశాల్లో ఆరునెలల్లోపే పంటను తొలగించడం మూలంగా గులాబీ రంగు పురుగు విజృంభన తక్కువగా ఉందని ఉదహరిస్తున్నారు. కేవలం పత్తి పంటను మాత్రమే ఆశించే ఈ గులాబీ రంగు పురుగు మన దేశంలో ఎక్కువగా తెలంగాణ, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో విజృంభించింది. దీనికి అధిక దిగుబడి ఆశతో రైతులు పంట కాలాన్ని పొడిగించడాన్నే కారణంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మనదేశంలో సుమారు రెండు లక్షల హెక్టార్లలో పత్తి పంటను ఏడాది పాటు సాగు చేస్తున్నారని అంటున్నారు. ఈసారి ఇప్పటికే అధికార బృందాలు పలు మార్లు అనేక చోట్ల గులాబీరంగు పురుగుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కరపత్రాలు, మీడియా ద్వారా కూడా రైతులను అప్రమత్తం చేసే ప్రయత్నం చేశారు. పత్తిలో గులాబీ రంగు పురుగుకు ప్రధాన కారణమవుతున్న కాటన్ జిన్నింగ్ మిల్లుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైతం యాజమానులకు వివరించారు. అయితే పత్తి ధర క్రమక్రమంగా పెరుగుతున్న దృష్ట్యా రైతులు పత్తి చేన్లను తొలగించేందుకు నిరాకరిస్తున్నారు. మెజారిటీ ఏరియాల్లో ఇంకా పత్తిని అలాగే ఉంచుతున్నారు. నాణ్యత లేని పత్తికైనా ఎంతో కొంత ధర పలుకుతుందనే ఆశతో రైతులు అలాగే ఉంచుతున్నారు.

యుగాంక్ వస్తే 120 రోజుల్లోనే పంట దిగుబడి

పత్తి పంట కాలాన్ని తగ్గించేందుకు నాగపూర్‌లోని సెంటర్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాటన్(సీఐసీఆర్) యుగాంక్ అనే సూటి వెరైటీని రూపొందించింది. దీనిపై చివరి దశ పరిశోధనలు జరుగుతున్నాయి. దీని పంట కాలం కేవలం 100 నుంచి 120 రోజుల్లోనే ముగుస్తుంది. దేశంలో విభిన్న వాతావరణాల్లో దీన్ని పండించి పరీక్షించిన తర్వాత రైతులకు అందుబాటులోకి తెచ్చే అవకాశముంది. ఇదీ కాకుండా రైతులు ఏటా పత్తి విత్తనాలను కొనుగోలు చేయకుండా సూటి రకం విత్తనాలు వాడుకునే విధంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి(సీఐసీఆర్) ప్రయత్నిస్తోంది. కేంద్రియ పత్తి పరిశోధన సంస్థ రూపొందించిన పలు వంగడాలు రెండు, మూడేళ్లలో రైతాంగానికి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.ఈ విత్తనాలను రైతులు ఒక సారి కొనుగోలు చేస్తే ఇతర విత్తనాలతో కలుపకుండా పత్తి నుంచి మళ్లీ విత్తనాలు తీసి నాలుగేళ్ల పాటు విత్తుకోవచ్చు. ఇలాంటి పలు ప్రయోగాలకు శాస్త్రవేత్తలు శ్రీకారం చుట్టినప్పటికీ వీటి ఫలితాలు రావడానికి సమయం పడుతుందని అంటున్నారు. ఇప్పటివరకు పత్తి పంటను కాపాడుకోవాలంటే అధికారులు సూచించినట్లుగా పంటకాలాన్ని తగ్గించుకోవడమే మేలని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

పరిస్థితులు బాగా లేవు
ఉమ్మారెడ్డి, ఏరువాక కేంద్రం, డైరక్టర్



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మూలంగా పత్తి పంటపై రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే దిగుబడి పై పెను ప్రభావం పడుతుంది. సాధ్యమైనంత వరకు రైతులు పత్తి పంట కాలాన్ని తగ్గించుకుంటేనే మేలు జరుగుతుంది.

అవగాహన కల్పిస్తున్నాం
క్రిష్ణారెడ్డి, ఏడీఏ, వరంగల్



గులాబి రంగు పురగు విజృంభనపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ప్రధానంగ కాటన్ జిన్నింగ్ మిల్లులపై దృష్టి సారించాం. పత్తి పంట తొలగించేందుకు ఇప్పటికికే గడువు ముగిసింది.

మంచి విత్తనాలు రావాలి..
అంబాల కిట్టు, రైతు



గులాబీ పురుగు వల్ల ఈ సంవత్సరం మేం పెద్ద ఎత్తున నష్టపోయాం, మాకు కనీసం పెట్టుబడి కూడా రాలేదు. విత్తనాలు సరిగా లేక పోవడం మూలంగానే పత్తి పంట సక్కగా పండలేదు. మంచి విత్తనాలు రావాలి.

కొత్త వంగడాలు రావాలి..
వెంకటేశ్‌యాదవ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్

ఇప్పటికే ప్రభుత్వం రైతాంగం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. అదే విధంగా పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ వంగడాలను సృష్టించాలి. లేనట్టయితే పత్తి పంట మనుగడ కష్టమవుతుంది.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

- లేకుంటే రైల్ నిలయం ఎదుట దీక్ష చేపడుతాం
- ఏడాదిలో వంద కోట్ల కుంభకోణం..
- జాతీయ కనీస వేతన బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్



వరంగల్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్

కాజీపేట : దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, లేకుంటే రైల్ నిలయం ఎదుట నిరహార దీక్ష చేపడుతామని జాతీయ కనీస వేతన బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ హెచ్చరించారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే వీఐపీ లాంజ్‌లో శుక్రవారం సాయంత్రం స్థానిక రైల్వే ఔట్ సోర్సింగ్ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో కనీస వేతనాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైల్వే కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీతాలపై ఆరా తీసి, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఉన్న సంక్షేమ పథకాలు, వేతనాలపై లేబర్ కమిషనర్ శ్యాంసుందర్‌తో కలిసి వివరించారు. అనంతరం వీఐపీ లాంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు, బలహీన వర్గాలకు, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల కోసం అనేక చర్యలు తీసుకున్నారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని నరేంద్ర మోడీ గతేడాది కాంట్రాక్ట్ కార్మికులకు 42శాతం జీతాన్ని పెంచారన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన న్యాయం జరగడంలేదన్నారు. రైల్వే వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు. హైదరాబాద్ వంటి ఏ క్లాస్‌లో రూ.14వేల కనీస వేతనం, వరంగల్ వంటి బి క్లాస్ స్టేషన్ పరిధిలో రూ.11,600 ఇవ్వాల్సి ఉండగా రైల్వే కాంట్రాక్టర్లు ఒక్కో కాంట్రాక్ట్ కార్మికుడికి కేవలం రూ. నాలుగు వేల ఐదువందల నుంచి రూ.ఆరు వేల వరకు ఇచ్చి మిగిలినదంతా మింగేస్తున్నారని, దక్షిణ మధ్య రైల్వేలోనే ఏడాదిలో ఔట్ సోర్సింగ్ విధానంతో దాదాపు రూ.వందకోట్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖతో విచారణ జరిపిస్తామన్నారు. బాధ్యులను తెల్చాల్సిన బాధ్యత రైల్వే జీఎందేనని స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని వాపోయారు. ఈనెల 20 వరకు కనీస వేతనాలు అమలు చేయకుంటే త్వరలో నిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో లేబర్ కమిషనర్ శ్యాంసుందర్, స్టేషన్ మాస్టర్ సుధాకర్, సీబీఎస్ఆర్ ఐఎస్ఆర్ మూర్తి, హెల్త్ ఇన్‌స్పెక్టర్, బీజేపీ నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, చింతాకుల సునీల్ కుమార్, నార్లగిరి రామలింగం, గడప శివశంకర్, ఉడుగు శ్రీనివాస్, అంకేశ్వరపు కుమారస్వామి, ఉడుతల బాబురావు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వేజ్‌బోర్డు చైర్మన్ తనిఖీలు

వరంగల్ చౌరస్తా : వరంగల్ రైల్వే స్టేషన్‌లో జాతీయ వేతన బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ కాంట్రాక్టు కార్మికుల వేతన పత్రాలను పరిశీలించారు. వేతన చట్టం ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు రూ.11,668 వేతనాన్ని చెల్లించాల్సి ఉండగా అందులో సగం మాత్రమే అందిస్తున్నట్లు గుర్తించారు. బ్యాంకు ద్వారా రూ.5150 చెల్లించి, అడ్వాన్స్ వేతనాలు తీసుకున్నట్లు రసీదులు సృష్టించినట్లు తేల్చారు. కార్మికుల పేరున ఉన్న రసీదుల్లోని సంతకాలను నేరుగా పరీక్షించి అవి ఫోర్జరీ చేసినట్లు తేల్చారు. కాంట్రాక్టర్ మరియు హెల్త్ ఇన్‌స్పెక్టర్ బీఆర్ మీనాలు కలిసి కుట్ర చేసి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను కాజేసినట్లు తేల్చారు. కార్యక్రమంలో చాడ శ్రీనివాస్ రెడ్డి, చింతాకుల సునీల్, రాఘవ రెడ్డి, పావుశెట్టి శ్రీధర్, శ్యాంసుందర్, కొలువుల రవీందర్, పర్వ శ్రీనివాస్, ప్రభాకర్, నాగరాజు, రాజు, ప్రమీల, సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ : మెట్టుగుట్టపై కొలువై ఉన్న విజయ గణపతి దేవాలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్థిని పురస్కరించుకుని అర్చకులు పరాచరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ గణపతి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు, ఈవో నర్సింహారావు ఉన్నారు.


పూజలు చేస్తున్న అర్చకులు

'తనిఖీ బృందానికి సహకరించాలి'

ఎంపీపీ కొండపాక సుకన్య

హసన్‌పర్తి: ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల వివరాలపై సామాజిక తనిఖీ బృందం నిర్వహిస్తున్న క్షేత్ర పర్యటనకు ప్రజా ప్రతినిధుల, ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని ఎంపీపీ కొండపాక సుకన్య సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సర్పంచ్‌లు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. 1వ తేదీ నవంబర్ 2016 నుంచి 31 డిసెంబర్ 2017 వరకు ఉపాధి హామీ పథకంలో పూర్తి చేసిన పనులపై సోషల్ ఆడిట్ బృందం విచారించనుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఏపీవో విజయలక్ష్మి, ఈవోపీఆర్‌డీ సామాజిక తనిఖీ బృందం, డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు, ఫీల్డ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఐనవోలు జనవరి 05: మండల కేంద్రంలో ఓవ్యక్తి ఉరి వేసుకొని మృతిచెందాడు. హెడ్ కానిస్టేబుల్ రమేశ్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొల్లెపెల్లి యాకయ్య (62)అనే వ్యక్తి కడుపు నొప్పి భరించలేక వ్యవసాయ బావి దగ్గర ఉరి వేసుకొని మరణించినట్లు ఆయన తెలిపారు. కొడుకు రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ వివరించారు. మృతుడికి భార్య సుభద్ర, ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నారు.

మండల అధ్యక్షుడి ఎన్నిక

ఐనవోలు జనవరి 05 : పవన్‌కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్స్ మండల అధ్యక్షుడిగా పంథిని గ్రామానికి చెందిన బండి రవిగౌడ్‌ను నియామించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి బాలు గౌడ్ తెలిపారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా బండి రవి గౌడ్‌కు నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు.

మహాసభకు తరలిరండి

ఐనవోలు జనవరి 05 : తెలంగాణ రాష్ట్రం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్స్ ప్రథమ మహా సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు చీర శ్రీనివాస్‌గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ నెల 08వ తేదీన భీమారం చింతగట్టు కేఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే మహా సభకు ముఖ్య అతిధులుగా దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ నన్నపునేని నరేందర్, వరంగల్ డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ పాల్గొంటారని తెలిపారు.

విశ్వనాథరావుకు ఓసీ జేఏసీ నివాళి

ఎల్కతుర్తి: డాక్టర్ విశ్వనాథరావు చిత్రపటానికి ఓసీ జేఏసీ తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడు రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు జైపాల్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ఏనుమాముల మార్కెట్ పాలకవర్గం సమావేశం

- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కమిటీ
- గుర్తింపుకార్డుల గడువు తేదీ పెంచాలని హమాలీల డిమాండ్

కాశీబుగ్గ, జనవరి, 05: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం శుక్రవారం మార్కెట్‌లోని చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు సంబంధించిన వ్యయ, ఆదాయాలపై చర్చించారు. అలాగే మార్కెట్ అంతర్గత రోడ్ల నిర్మాణం, నూతనంగా నిర్మించిన గోదాంలకు ప్రహరి నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పర్వతగిరి గోదాం ప్రారంభోత్సవాన్ని చేపట్టాలని చర్చించారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు మౌళిక సదుపాయాలు కల్పించాలని తీర్మానించారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించేందుకు వివిధ కార్మికులకు గుర్తింపు కార్డులు, దానం, ధర్మం, శాంపిల్ పేరుతో వివిధ కార్మికుల దోపిడిని అరికట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి నిర్మల, గ్రేడ్-2 కార్యదర్శి పాల జగన్‌మోహన్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



చైర్మన్ ధర్మరాజుకు వినతి పత్రంఅందజేస్తున్న హమాలీ కార్మికులు

గుర్తింపుకార్డులకు గడువు పెంచాలి

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో పనిచేసే హమాలీ కార్మికులకు గుర్తింపుకార్డుల గడువు తేదీని పెంచాలని ఎండ్ల, బండ్ల మోతల హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు పోలెపాక సీతయ్య అన్నారు. ఈ మేరకు చైర్మన్ ధర్మరాజుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మిర్చి యార్డులో సీజనల్‌గా పనిచేసే హమాలీ కార్మికులు గుర్తింపుకార్డులు తీసుకోలేదని వివరించారు. కార్డులు లేకపోవడంతో మార్కెట్‌లోకి అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. కావున గడువును పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీను, వెంకటేశ్వర్లు, బాలు, రామచందర్, సత్తయ్య, మోహన్, తరుణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన విద్యార్థులు

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను శుక్రవారం చెన్నైకి చెందిన ఏషియన్ జర్నలిజం కళశాల విద్యార్థులు సందర్శించారు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ కావున ఈ మార్కెట్‌కు వచ్చామని తెలిపారు. మార్కెట్‌కు వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు, రైతుల సమస్యలు, క్రయవిక్రయాల తీరు, ధర గురించి వివరాలను క్లుప్తంగా సేకరించారు. అనంతరం చైర్మన్ కొంపెల్లి ధర్మరాజుతో పాటు మార్కెట్ కార్యదర్శి నిర్మలను కలిసి మరిన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రుణాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

భీమారం, జనవరి 05: రైతులకు రుణాలు ఇప్పిస్తానని ఎనిమిది మంది రైతులను మోసం చేసిన వ్యక్తిని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ మేరకు అతడిని కోర్టులో హాజరుపరిచారు. ఎస్సై భూమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ మండల ఊకల్ హవేలీ గ్రామానికి చెందిన దుగ్గంపూడి రాయాపురెడ్డి అలియాస్ ప్రవీణ్‌రెడ్డి, గాడిపెల్లి నాగేశ్వర్ రావు అలియాస్ రమేశ్‌రెడ్డి ఇద్దరు కలిసి గ్లోబల్ కాపిటల్ ఇన్వెస్టర్స్ సంస్థను బెంగుళూరులో స్థాపించారు. ఈ సంస్థ ద్వారా డైరీ ఫాంలకు, ఇతర వ్యాపారాలకు రుణాలు ఇస్తామని పత్రిక ప్రకటనలు ఇచ్చారు. దీంతో కొందరు రైతులు వీరి మాటలు నమ్మారు. ఏపీ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు ఒక వ్యక్తి, కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఐదుగురు వ్యక్తులు, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన మరో వ్యక్తికి లోన్ మంజూరైందని 30 నవంబర్ 2015న బెంగుళూరుకి పిలిపించుకున్నారు. లోన్ డబ్బులు తీసుకోవాలంటే ముందుగా ఐదు కిస్తీలు చెల్లించాలని నిబంధన విధించారు. దీంతో బాధితులు రూ. 5లక్షలను నిందితుల అకౌంట్‌లో వేశారు. దీంతో వారు రూ.20లక్షల చెక్‌ను అందచేశారు. ఈ చెక్‌ను బాధితులు బ్యాంకుకు తీసుకెళ్లగా బ్యాంక్ అధికారులు చెక్ బౌన్స్ అయిందని తెలుపడంతో వెంటనే సదరు వ్యక్తులకు కాల్ చేశారు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో తాము మోసపోయామని లబోదిబోమన్నారు. హన్మకొండ మండలం జవహర్ కాలనీ చెందిన బాధితుడు ఎడ్ల రాము పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వీరిపై పోలీసులు ఏడు కేసులను నమోదు చేశారు. రాయాపురెడ్డి హన్మకొండ బస్టాండ్ ఏరియాలో ఉదయం 10.30 గంటల సమయంలో ఉన్నాడనే సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.



నిందితుడిని చూపుతున్న కేయూ పోలీసులు

బాలిక అదృశ్యం

ధర్మసాగర్: బాలిక అదృశ్యమైన సంఘటన మండలంలోని 54వ డివిజన్ ఉనికిచర్లలో శుక్రవారం వెలుగుచూసింది. ఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. 54వ డివిజన్ ఉనికిచర్లకు చెందిన కేశబోయిన రచన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటూ కూలీ పనికి వెళ్తోంది. ఈ క్రమంలో ఈ నెల 3న ఇంటి వద్ద నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తల్లి కేశబోయిన కవిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు.



కేశబోయిన రచన

బహిర్భూమికి వెళ్తే జరిమానా

వరంగల్, నమస్తేతెలంగాణ: ఓడీఎఫ్ నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తే గ్రేటర్ అధికారులు జరిమానా విధిస్తున్నారు. ఓడీఎఫ్ నగరంగా కేంద్రం గుర్తించిన నేపథ్యంలో గ్రేటర్ అధికారులు దానిని నిలుపుకోనేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. శుక్రవారం 27వ డివిజన్‌లో బహిర్భూమికి వెళ్తున్న పలువురికి గ్రేటర్ అధికారులు జరిమానాలు విధించారు. ముగ్గురు వ్యక్తులకు రూ. 100చొప్పున మొత్తం రూ. 300 జరిమానా విధించారు. నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తే జరిమానాలు విధిస్తామని సానిటరీ సూపర్‌వైజర్ సుధాకర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ భీమయ్యభీమయ్య హెచ్చరించారు.

ఎల్ ఈడీ లైట్లతో కరంట్ ఆదా

ధర్మసాగర్, జనవరి 05: ఎల్‌ఈడీ లైట్స్‌తో కరంట్ ఆదా అవు తుందని ధర్మసాగర్ సర్పంచ్ కొలిపాక రజిత అన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మెయిన్ రోడ్డు విద్యుత్ ఫోల్స్‌కు ఏర్పాటు చేసిన లైట్లను శుక్రవారం రాత్రి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉద్యమకారులను గుర్తించాలి'

వరంగల్, నమస్తేతెలంగాణ : తెలంగాణ రాష్ట్ర సాధనలో మొదటి నుంచి ఉన్న ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ఆయన రెండో విడుత ఉద్యమకారుల బయోడేటా స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్పొరేషన్ ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి అసలైన ఉద్యమకారులను తీసుకపోయేందుకుకే ఈ బయోడేటా స్వీకరణ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కందుకూరి చంద్రమోహన్, కేతిరి రాజశేఖర్, మొలంగూరి నెల్సన్, దింగిగాల సోమేశ్వర్, కడారి రవి, మాలకుమ్మర పరుశరాములు, పప్పుల మంజుల, మెంతుల యాదగిరి, మండల సురేందర్, సోమ మధుకర్, కోడిపాక రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ లో పాము కలకలం

హసన్‌పర్తి: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం పాము కనిపించడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన తహసీల్దారు ఉమారాణి మెజీషియన్ పుట్ట జయాకర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆయన కార్యాలయానికి చేరుకొని చాకచక్యంగా పామును చేత్తో పట్టుకొని అడవిలో వదలి వేశారు. దీంతో కార్యాలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తహసీల్దారు ఉమారాణి జయాకర్ సాహసాన్ని అభినందించారు. జయాకర్ మాట్లాడుతూ ఎలాంటి పాములైన సంచరిస్తున్నట్లైతే 9849422621కి ఫోన్ చేస్తే ఉచితంగా సేవలు అందజేస్తానని జయాకర్ తెలిపారు.



పామును పట్టుకున్న మెజీషియన్ పుట్ట జయాకర్

కేటీఆర్‌ను కలిసిన రాజారపు ప్రతాప్

ధర్మసాగర్, జనవరి 05: రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్‌గా నియామమైన సందర్భంగా రాజారపు ప్రతాప్ శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మైనార్టీ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజారపు

మేయర్‌ను కలిసిన సీపీఎస్ ఉద్యోగులు

వరంగల్, నమస్తేతెలంగాణ : జనవరి 07న సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లో తలపెట్టిన అయుత ధర్మ దీక్ష కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు మేయర్ నన్నపునేని నరేందర్‌ను కోరారు. శుక్రవారం సీపీఎస్ యూనియన్ నాయకులు దోడిపాటి హరికుమార్ నేతృత్వంలో మేయర్‌ను కలసి వినతి పత్రం అందచేశారు. కేంద్ర ప్రభుత్వం కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం ప్రకటించిందని దీంతో 2004 నుంచి ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు నష్టం జరుగుతుందని వారు మేయర్‌కు వివరించారు. కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేసిన సీపీఎస్ నాయకులు

విదేశీ విద్యకు ఆర్థికసాయం

వరంగల్ చౌరస్తా: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉన్నత విదేశీ విద్యకోసం వెళ్లే నేరెళ్ల అఖిల్‌కు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు గుండా ప్రకాష్‌రావు మాట్లాడుతూ.. విద్యకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. అందుకే అర్హత, ఉత్సహం ఉన్న వారికి అర్థికసాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మల్యాల వీరమల్లయ్య, దాచేపల్లి సీతారాం, సందుపట్ల మార్కండేయ, సరాబు పద్మనాభం, విజయలక్ష్మి, ఆదిత్య, కౌముది, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బొమ్మల కట్టయ్యకు శుభాకాంక్షలు

మడికొండ : రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్‌గా నియమితులైన బొమ్మల కట్టయ్యను పోస్టల్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జవ్వాజి కిషన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆడపిల్ల పుడితే అధైర్య పడొద్దు

మేనమామ సీఎం కేసీఆర్ అండగా ఉన్నారు..


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

- **24గంటల విద్యుత్ దేశ చరిత్రలో నిలుస్తుంది**
- **నిరుపేదలకు చేరుతున్న సంక్షేమ ఫలాలు**
- **తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజల ముఖాల్లో చిరునవ్వులు**
- **ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి**

నర్సంపేట రూరల్, జనవరి 05 : ఆడపిల్ల పుడితే నిరుపేద తల్లిదండ్రులు అధైర్య పడొద్దని, ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామగా వారికి అండగా ఉన్నారని ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమం శుక్రవారం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, కమలాపురం గ్రామాల్లో కొనసాగింది. ఇటుకాలపల్లిలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పల్లెప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఆడపిల్లల పెండ్లిళ్లు చేయడానికి తల్లిదండ్రులు పడే తపన తనతోపాటు సీఎం కేసీఆర్‌కు తెలుసని, పెండ్లి ఖర్చుల కోసం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.75,116 అందిస్తున్నారన్నారు. ఆ డబ్బులు కూడా ఆడబిడ్డ తల్లిదండ్రులకే చెందాలనే ఉద్దేశంతో చెక్కులను అమ్మాయి తల్లి పేరిట అందిస్తున్నట్లు తెలిపారు. 24గంటల విద్యుత్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు 60ఏళ్లలో చేయ ని అభివృద్ధిని మూడున్నరేళ్లలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూ పించిందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పరితపించే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత హరితహారంలో రాష్ట్రంలో రెండు సార్లు ప్రథమ స్థానంలో నిలిచి రూ.20కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చుకున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35లక్షల మంది రైతులకు చెందిన రూ.16వేలకోట్ల పంటరుణాలు మాఫీ చేసిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వానకాలం, యాసంగి పంటలకు వేర్వేరుగా రూ.4వేల చొప్పున ఎకరానికి మొత్తం రూ.8వేలు అందిస్తామని తెలిపారు. కేసీఆర్ కిట్టుకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అంతేగాక అబ్బాయి పుడితే రూ.12వేలు, అమ్మాయి పుడితే రూ.13వేలు అందిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలిచిన వ్యక్తి మనకు కనిపించడం లేదని, దర్జాగా కాంట్రాక్టు పనులు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నాడని అన్నారు. నియోజవర్గ ప్రజలు అవకాశం ఇవ్వకపోయినప్పటికీ పెద్దిసుదర్శన్‌రెడ్డి ప్రజల మధ్యనే ఉంటూ, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడని తెలిపారు.

పల్లెలను ప్రగతిబాట పట్టించేందుకే..: పెద్ది సుదర్శన్‌రెడ్డి

పల్లెలను అభివృద్ధి బాట పట్టించేందుకే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, కమలాపురం గ్రామాల్లో నిర్వహించిన పల్లెప్రగతి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. మహిళలు కోరిన వెంటనే 35శాతం సబ్సిడీపై ఊరికి రెండు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిషన్ భగీరథ పనులు గ్రామాల్లో చురుగ్గా కొనసాగుతున్నాయని, మరో మూడు నెలల్లో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని నల్లాల ద్వారా అందిస్తామన్నారు. రాష్ట్రంలో అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా నర్సంపేటను తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ గద్దల పద్మ మాట్లాడుతూ.. మహిళలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని తమ కాళ్లమీద తాము నిలబడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రం అన్నిరంగాల్లో నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. పెద్ది ఎమ్మెల్యే కాకపోయినప్పటికీ సీఎం కేసీఆర్‌తో ఉన్న చొరవతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌తో ఉపాధి మెరుగుపడుతుందన్నారు.

భారీగా నిధులు మంజూరు

డిప్యూటీ సీఎం కడియం ఇటుకాలపల్లిపై నిధుల వర్షం కురిపించారు. ఇప్పల్‌తండాలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని పెద్ది చెప్పడంతో స్పందించిన మంత్రి తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.8లక్షలు కేటాయించారు. మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలు ప్రకటించారు. స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి అంచనాలు తయారుచేసి తీసుకొస్తే నిధులు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. అదేవిధంగా పెద్ది ఇటుకాలపల్లి అభివృద్ధికి రూ.40లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నాగుర్ల వెంకటేశ్వర్లు, మధన్‌కుమార్, ఆర్డీవో రవి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఎంపీపీ భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో జై తెలంగాణ అని నినదిస్తున్న ప్రజలు


డిప్యూటీ సీఎంకు వలలను అందిస్తున్న ముదిరాజ్‌లు


కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

హస్తకళలను ఆదరించాలి

- **కలెక్టర్ ఆమ్రపాలి కాట**
- **గాంధీ శిల్ప్ బజార్ ఎగ్జిబిషన్ ప్రారంభం**

న్యూశాయంపేట, జనవరి 05: హస్తకళలను ప్రజలు ఆదరించాలని కలెక్టర్ ఆమ్రపాలి కాట పిలుపునిచ్చారు. హన్మకొండ టీటీడీ దేవస్థాన కల్యాణ మండపంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన గాంధీ శిల్ప్ బజార్ (చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం) ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఆమ్రపాలి హాజరయ్యారు. చేనేత వస్త్ర ప్రదర్శను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓరుగల్లు కళలకు, కళాకారులకు పుట్టినిల్లని అన్నారు. వరంగల్‌తో పాటు రాష్ట్రం, దేశంలోని ఇతర వివిధ ప్రాంతాల నుంచి హస్తకళాకారులు ఇక్కడకు వచ్చి వారు తయారు చేసి వస్తువును ప్రదర్శిస్తున్నారని వారిని ఆదరించాలని ఆమె కోరారు. హస్తకళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపా రు. అనంతరం వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల కళాకారులు పాల్గొంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్తకలను ప్రోత్సహిస్తోందని, అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ ప్రదర్శనలో కరీంనగర్ వెండి తీగలతో తయారు చేసిన కళారూపాలు, నిర్మల్, బొంతపల్లి కలప వస్తువులు, కలంకారీ అద్దకపు వస్త్రాలు, పెయింటింగ్స్, ఇత్తడి, లోహ కళాకృతులు, కాటన్, ప్రింటెడ్, జనపనార డర్రిలు, కార్పెట్లు, బంజార కుట్టు, ఎంబ్రాయిడరీ, ముత్యాలు, ఇమిటేషన్ ఆభరనాలు, కళాత్మక నేత వస్త్రాలు, చెక్క విగ్రహాలు, సంప్రదాయ చిత్రకళలు, కాశ్మీరి శాలువాలు, లక్నో చెకెన్ ఇంబ్రాయిడరీ, జనపనార వస్తువులు, కచ్ ఎంబ్రాయిడరీ వస్తువు లభిస్తాయని చెప్పారు. హస్తకళాకారులు నేరుగా వినియోగదారుడికి వస్తువులను అమ్ముకునే సదుపాయాన్ని ఇలాం టి ప్రదర్శలను కల్పిస్తాయని అన్నారు. వరంగల్ నగరంలో శాశ్వత ప్రదర్శన షోరూంకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా కళాత్మతక వస్తువులు 50 శాతానికే అందుబాటులోకి వస్తాయని అన్నారు. వరంగల్ హస్తకళలకు, చేనేతకు ప్రసిద్ధిచెందిన ప్రాంతమని తెలిపారు. చేర్యా ల, పెంబర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతాలు కళాత్మక వస్తువులు తయారు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, మల్లికార్జున్, దివ్యారావు తదితరులు పాల్గొన్నారు.


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి, వైస్‌చైర్మన్ శైలజా రామయ్యర్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

నందనవనంలా దయానందకాలనీ

- నూతనంగా డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం
- ఇంటింటికీ ఇంకుడుగుంతలు
- మోడల్‌కాలనీగా గుర్తింపు
- కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషి



నూతనంగా నిర్మించిన డ్రైనేజీ

మిల్స్‌కాలనీ, జనవరి 05: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 9వడివిజన్ దయానందకాలనీ సకల సౌకర్యాలతో విరాజిల్లుతోంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు, ఎల్‌ఈడీ లైట్లతో కాలనీలు శోభాయమానంగా కనువిందు చేస్తున్నాయి. అన్ని వసతులతో ఉన్న మోడల్ కాలనీగా దయానందకాలనీ గుర్తుంపు తెచ్చుకుంటోంది. వరంగల్ రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్ సమీపంలో 1944లో 32 కుటుంబాలతో ఆవిర్భవించిన దయానందకాలనీలో ప్రస్తుతం 100కుటుంబాల వరకు ఉన్నాయి. కాలనీవాసులు కమిటీగా ఏర్పడి పరస్పర సహకారంతో కాలనీ అభివృద్ధికి నడుం బిగించారు. కాలనీల్లో మొ క్కలు నాటి వాటి ఎదుగుదలకు కాలనీవాసులు విశేషంగా కృషి చేస్తున్నారు. మరోవైపు కాలనీలో ఇంటింటికీ ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోని సమష్టి కృషితో పరిశుభ్రతను పాటిస్తున్నారు. ఈ మేరకు నగరపాలక సంస్థ నుంచి దయానందకాలనీ క్లీన్‌సిటీ అవార్డును పొందింది.




చెట్లతో ఉద్యానవనాన్ని తలపిస్తున్న దయానందకాలనీ

ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు

మహానగరాన్ని వేగవంతంగా అభివృద్ధి చే యాలనే లక్ష్యంలో భాగంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం దయానందకాలనీకి నిధులు కేటాయించింది. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయడంతో కాలనీలో నూతన వెలుగులు సంతరించుకున్నాయి. ఎమ్మెల్యే కొండా సురేఖ, ఎమ్మెల్సీ కొండా మురళీల సహకారంతో దాదాపు రూ. 50లక్షల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీటి పైపులైను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి

కాలనీవాసుల సమష్టి కృషి కి తోడు ఎమ్మెల్యే కొండా సురే ఖ సహకారంతో దయానందకాలనీ అభివృద్ధి బాటలో పరుగులు పెడుతోంది. ప్రభుత్వ నిధులతోనే రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు కనకదుర్గ ఆలయ అభివృద్ధికి కొండా దంపతులు విశేష కృషి చేస్తున్నారు.



మీసాల ప్రకాష్, కాలనీ కమిటీ అధ్యక్షుడు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మట్టెవాడ, జనవరి 05: వరంగల్ ఎంజీఎం దవాఖానలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం క్యాజువాలిటీ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి చలికి వనుకుతున్న క్రమంలో గమనించిన స్థానికులు గురువారం రాత్రి దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు వెల్లడించారు. మృతుడు సుమారు 50–55 సంవత్సరాల వయస్సు, 5.3అడుగుల ఎత్తు, చామన ఛాయ ఉన్నాడని వివరించారు.ఆరెంజ్ కలర్ షర్ట్, లోపల వైట్ నెక్ బనియన్, చెక్స్ లుంగీ, పొట్టపై పుట్టుమచ్చ ఉందని తెలిపారు. ఈ మేరకు ఎంజీఎం పీఆర్వో విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు 9440700508లను సంప్రదించాలని కోరారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

ఈ నెల 7న గజ్వేల్‌లో అయుత ధర్మదీక్ష

ధర్మసాగర్: సీపీఎస్ స్కీంను రద్దు చేసిన పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో ఆయుత ధర్మదీక్ష చేపడుతున్నట్లు టీఎస్‌సీపీఎస్ ఈ యూ రాష్ట్ర కో–ఆర్డినేటర్ లెక్కల మల్లేషం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్లను తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు, ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈ యూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా సహాధ్యక్షులు కరుణాకర్, కిరణ్‌రెడ్డి, గంగాధర్, సందీప్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్మసాగర్: మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో శుక్రవారం మున్నూరుకాపు సంఘం క్యాలెండర్‌ను సర్పంచ్ తోట స్రవంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను విస్తరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట రవి, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు, మాజీ అధ్యక్షుడు భిక్షపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకొండ వీరన్నకు బ్రహ్మోత్సవ శోభ

- ఈనెల 10న స్వామివారి కల్యాణంతో ఉత్సవాలు ప్రారంభం
- విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న ఆలయం

భీమదేవరపల్లి: కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. మకర సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 10వ తేదీన వీరభద్రస్వామి కల్యాణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆలయ పరిసరాల్లో సోలార్ విద్యుత్ స్తంభాలను బిగించారు. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా లక్షలాది మందితో భక్తులు ఆలయానికి తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, ఈవో దేవరాజు హరిప్రకాశ్‌రావు, పాలకమండలి సభ్యులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. దర్శనంకోసం భక్తులు కిక్కిరిసిపోకుండా ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. మరోవైపు రవాణా, వైద్యం, వసతిగదులు, తాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పిస్తామని ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి వెల్లడించారు.



విగ్రహానికి మెరుగులు దిద్దుతున్న ఆలయసిబ్బంది

బాల్యం ఎంతో విలువైంది

ధర్మసాగర్, జనవరి 05: బాల్యం ఎంతో విలువైందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీ అనిరోస్ క్రిస్టియానా అన్నారు. మండలంలోని పెద్దపెండ్యాల జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న జెఎంజె కాలేజీ ఎన్ ఎస్‌ఎస్ క్యాంపు శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు 'న్యాయ విజ్ఞాన సదస్సు' ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనిరోస్ క్రిస్టియానా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్యంలోనే సక్రమమైన అలవాట్లు, ఆలోచనలు అలవరుచుకుంటే జీవితంలో గుర్తించదగిన వ్యక్తులుగా ఎదుగుతారని వెల్లడించారు. పాఠశాలలో శ్రద్ధతో చదువుకుంటూ ఉపాధ్యాయులు, పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో మెదులుతూ తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాల న్నారు. విద్యార్థులు చట్టలపై కూడ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన, క్విజ్, వక్తృత్య పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట స్రవంతి, స్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఇన్నమ్మ, ప్రోగ్రాం అధికారి సుశీల, షాహీన్, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిరోస్ క్రిస్టియానా

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూసంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఉచిత విద్యుత్ చరిత్రాత్మక నిర్ణయం

- టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు
- ట్రాన్స్‌కో సీఎండీకి సన్మానం

వరంగల్ సబర్బన్, నమస్తే తెలంగాణ : వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ చరిత్రాత్మక నిర్ణయమని ఎన్పీడీసీఎల్ సీఎండి అన్నమనేని గోపాల్‌రావు అభివర్ణించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ పవర్(సీబీఐపీ) అవార్డు అందుకున్నందుగాను శుక్రవారం టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో కలిసి బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా గోపాల్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో విశేష కృషికి నిదర్శనంగా ఈ అవార్డు ట్రాన్స్‌కో సీఎండీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం జాతీయ సగటును మించినప్పటికీ ఎటువంటి అవాంతరాలు లేకుండా దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపినందుకు ఈ అవార్డు రావడం సం తోషంగా ఉందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం మూడున్నర సంవత్సర కాలంలో దేశంలో అగ్రగామిగా నిలబెట్టడం కేసీఆర్ కృషి, పట్టుదల, దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఇంకా కేసీఆర్ నేతృత్వంలో విద్యుత్‌రంగం ఎన్నో మైలు రాళ్లు అధిగమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డీఈ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎండీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న గోపాల్‌రావు

రిషి స్కూల్ విద్యార్థిని అరుదైన ఘనత

వరంగల్ చౌరస్తా, జనవరి 05: వరంగల్ ఎల్లమ్మబజార్ ప్రాంతంలోని రిషి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా వరంగల్ నిట్‌లో ఏర్పాటు చేసిన పోటీ పరీక్షల్లో పాల్గొని అంతరిక్ష పరిశోధనా సంస్థ సతీష్‌ధావన్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించే అవకాశాన్ని పొందింది. దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో 22 సెంటర్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. అందులో తెలంగాణ ప్రాంతం నుంచి అవకాశాన్ని పొందిన విద్యార్థిని ప్రతిమా బల్దావా అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రాజు తెలిపారు. శ్రీహరికోటలో నిర్వహించిన తదుపరి పరీక్షల్లో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి సతీష్‌దావన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో తదుపరి నిర్వహించే క్షిపణి పరీక్షను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని పొందినట్లు తెలిపారు. ఈ ఘనత సాధించినందుకుగాను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ప్రతిమా బల్దావాను అభినందించారు.



ప్రతిమా బల్దావా



హన్మకొండ బాలసముద్రంలో చలిమంట కాగుతున్న ప్రజలు

'చలి'మంట..

- నమస్తేతెలంగాణ ఫొటో గ్రాఫర్

భద్రకాళి సేవలో ఎమ్మెల్యే వినయ్ దంపతులు

వరంగల్ కల్చరల్, జనవరి 05 : భద్రకాళి దేవాలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సందర్శించారు. శుక్రవారం వినయ్‌భాస్కర్ దంపతులు మొదటి సారి తమ పిల్లలతో కలిసి ఆలయానికి రాగా ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఈవో ఆర్ సునీత ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత వారు వల్లభగణపతిని, ఆ తర్వాత అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధాన మంటపంలో ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందచేసి మహదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో జరిపే అమ్మవారి సేవలకుగాను రూ.51వేలు విరాళంగా అందజేశారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ దంపతులు



విజయ గణపతి ఆలయంలో
లక్ష కుంకుమార్చన

వరంగల్ కల్చరల్, జనవరి 05: హన్మకొండ విద్యానగర్‌లోని విజయ గణపతి ఆలయంలో లక్ష కుంకుమార్చనను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని టీటీడీ, ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి లక్ష కుంకమార్చనను జరిపారు. కార్యక్రమంలో టీటీడీ ప్రోగ్రాం అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్వీఎన్ చారి, మాధవరెడ్డి, రఘుపతిరావు, సత్తయ్య, నర్సయ్య, వీరారెడ్డి, రత్నాకర్‌రావు, చందర్‌రావు, మనోహర్, నిర్మల, పద్మ, సంయుక్త, శోభ, భారతి పాల్గొన్నారు.